www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 178 | శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






# మరో రెండింటికి శ్రీకారం

- 27 లేదా 29న ముహూర్తం
- గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు
- అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలి
- ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలి
- దరఖాస్తు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి
- విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెం టనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు.





## సీఎం రేవంత్ వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది

సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడితే బాగు ంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హితవు పలికారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో వలసలు ఆగాయన్నారు.

వార్త 2లో



# తెలంగాణ ఆత్మగౌరవ ఇలవేల్పులు... మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల చేత పూజలందుకుం టున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శు భాకాంక్షలు తెలిపారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖం డంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతర గా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసా గిన ఆత్మగౌరవ పోరాటంలోనూ సమ్మక్క సారలమ్మ అందించి న స్ఫూర్తి ఇమిడి ఉన్నదని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనా డు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజ డులకు గురైన గోదావరి లోయ పరివాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనా ర్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌక ర్యం కలగకు ండా వసతులు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు.



## డెయిరీ రంగంలో ప్రపంచంలోనే ప్రబల శక్తిగా ఎదిగిన భారత్ : ప్రధాని మోదీ

వార్త 2లో



## సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోండి : హరీశ్ రావు

వార్త 2లో



## మూడో సారి మోదీ ప్రధాని అవడం ఖాయం

వార్త 2లో

## దేశం అంత సుభిక్షంగా ఉండాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ములుగు,అక్షిత ప్రతినిధి :

:మేడారం మహా జాతర సందర్భంగా సమ్మక్క, సారలమ్మలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను దర్శించు కున్నారు. తల్లులకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడి పంటలతో దేశం అంత సుభిక్షంగా ఉండాలని అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నాని తెలిపారు. అలాగే ములుగులో గిరిజన వర్సిటీ తాత్కాలిక క్యాంపస్ ఏర్పాటు చేస్తామన్నా రు. హైదరాబాద్ కేంద్రీయ వర్సిటీ ఆధ్వర్యంలో గిరిజన వర్సిటీ పని చేస్తుందని తెలిపా రు. మేడారం జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలని చాలా మంది అడుగుతు న్నారు. జాతీయ పండుగ విధానం అనేది ఎక్కడా లేదన్నారు. మేడారానికి అంతర్జాతీయ గుర్తింపు కోసం రాబోయే రోజుల్లో ప్రయత్నిస్తామన్నారు.





## పాలమూరు జిల్లా రైతుల నోట్లో మట్టి కొట్టిందే కాంగ్రెస్

పాలమూరు జిల్లా రైతుల నోట్లో మట్టి కొట్టిందే కాంగ్రెస్ అని మాజీ మంత్రి నిరంజ న్‌రెడ్డి అన్నారు. కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి మా ట్లాడిన తీరు బాగోలేదని.. ఆయన తీరు మార్చుకోవాలని సూచించారు.

వార్త 2లో

## మేడారం బయలుదేరిన సమ్మక్క..

### తల్లులకు ఘనస్వాగతం పలుకుతాం... ఘనంగా సాగనంపుతాం





వార్త 2లో



వార్త 2లో

## బీఆర్ఎస్ రద్దయిన నోటు.. కాంగ్రెస్ చిల్లుపడ్డ నోటు

అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నోటికొ చ్చిన హామీలు ఇచ్చిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డిపేర్కొన్నారు.

# సీఎం రేవంత్ వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది..

## మాజీ మంత్రి హితవు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం హోదాలో రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హితవుపలికారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో వలసలు ఆగాయన్నారు. గతంలో ముంబైకి బస్సులు వేయాలని ధర్నాలు చేసేవారని.. తమ పదేళ్ళలో ముంబైకి బస్‌లు కావాలని ధర్నా చేయలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు అభివృద్ధిపై మాట్లాడితే బాగుంటుందన్నారు. అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డురమన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ పథకంతో నీళ్లు ఇవ్వలేదా ఆత్మసాక్షిగా చెప్పండి అని ప్రశ్నించారు. కేసీఆర్ ఒక్క ఓటమిపై ఇన్ని అభాండాలా అంటూ మండిపడ్డారు. కేసీఆర్ పాలమూరు ఎంపీగా ఉన్నారు గనుకే తెలంగాణ ఏర్పడిందన్నారు. తెలంగాణ వాదాన్ని కప్పి పుచ్చుకునే ందుకు శిలా ఫలకాలు వేశారన్నారు. తెలంగాణ వచ్చినందుకే రేవంత్ సీఎం అయ్యారని తెలిపారు. జిల్లా నుంచి సీఎం అయినం దుకు జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం పరిశీలించిన మీరు... పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించాలని అన్నారు. కొడంగల్ ఎత్తి పోతలపై పునరాలోచిం చన చేయాలని సూచించారు. జూరాల నుంచి నీటి తరలింపు సాధ్యమేనా ఆలోచించాలన్నారు. కర్ణాటక కొత్త ఎత్తి పోతల పథకాలను ప్రారంభిస్తే జూరాలకు నీరు అందే పరిస్థితి లేదన్నారు. 15 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పాలమూరు ప్రాజెక్టును నాలుగైదు నెలల్లో పూర్తి చేయవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులతో ఒకసారి సమీక్షించుకోవాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భవిష్యత్తు ఏమిటి అన్నదానిపై పునరాలోచించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ) ముందు ముసళ్ళ పండగే అని హెచ్చరించారు. "మేము ఎంతో చేసినా... ప్రజలు ఇంకా ఎక్కువ కోరుకున్నారు. అందుకే మీకు అవకాశం వచ్చింది. బీజేపీతో పొత్తు ఉంటే రాష్ట్ర నేతలతో ఉంటుందా? మేము కూడా వాళ్లలా చెప్పుతో కొడతాం అనవచ్చు. రెండు జాతీయ పార్టీలకే పొత్తు అవసరం. పాలమూరులో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై పోటీ చేయలేదా. మాకు పొత్తు అవసరం లేదు" అని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# పాలమూరు జిల్లా రైతుల నోట్లో మట్టి కొట్టిందే కాంగ్రెస్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

పాలమూరు జిల్లా రైతుల నోట్లో మట్టి కొట్టిందే కాంగ్రెస్ అని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు బాగోలేదని.. ఆయన తీరు మార్చుకోవాలని సూచించారు. రేవంత్ సభలో మాట్లాడిన మా టలకు తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరి ంచారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఇష్టానుసారంగా తిడుతున్నారని మండిపడ్డారు.సీఎం అయ్యాక కూడా రేవంత్ తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. పాలమూరు జిల్లాలో కేసీఆర్ ప్రభు త్వం సాగు నీరు ఇవ్వలేదని రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని విరుచుకుపడ్డారు. పాలమూరులో నీళ్లు ఇచ్చింది ఎవరో అందరికీ తెలుసునని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంట్ సమ స్యలు తీవ్రమయ్యాయని అన్నారు. వలసల జిల్లాగా పాలమూరును మార్చింది కాంగ్రెస్ కాదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ పాత్ర ఏంటీ? అని నిలదీశారు. పాలమూరు లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటీ? అని ప్రశ్నించారు. కొడంగల్‌లో రేవంత్ చేసిన శంకుస్థాపనలు గత ప్రభుత్వంలో కేసీఆర్ తీసుకొచ్చినవేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన పాపాల వల్లనే పాలమూరు జిల్లా ఎడారిగా మారిందని నిరంజన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్‌ఎస్ రద్దయిన నోటు.. కాంగ్రెస్ చిల్లుపడ్డ నోటు

**నల్గొండ,అక్షిత ప్రతినిధి :**

అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నోటికొ చ్చిన హామీలు ఇచ్చిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంక టరమణారెడ్డిపేర్కొన్నారు. నేడు నకిరేకల్‌లో జరిగిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కాటేపల్లి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. బీఆర్‌ఎస్ రద్దయిన నోటు లాంటిదని.. కాంగ్రెస్ చిల్లుపడ్డ నోటు లాంటిదన్నారు. తెలంగాణలో బీజేపీ 11 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాటేపల్లి జోస్యం చెప్పారు.

# డెయిరీ రంగంలో ప్రపంచంలోనే ప్రబల శక్తిగా ఎదిగిన భారత్ : ప్రధాని మోదీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహిళల ఆర్థిక శక్తిని పెంపొందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దేశంలో డెయిరీ రంగం పురోభివృద్ధి వెనుక నారీ శక్తి అద్వితీయ పాత్ర పోషించిందని ప్రధాని ప్రశంసించారు. ఈరోజు ప్రపంచంలోనే మనం అతిపెద్ద పాల ఉత్పత్తి దేశంగా ఎదిగామని అన్నారు.భారత డెయిరీ రంగంలో ఎనిమిది కోట్ల మంది పనిచేస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. మన డైరీ పరిశ్రమ టర్నోవర్ రూ. 10 లక్షల కోట్లకు ఎదిగిందని చెప్పారు. మోదీ గురువారం అహ్మదాబాద్‌లో గుజరాత్ సహకార మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల్లో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.భారత్ అభివృద్ధి చెందిన దేశంగా రూపాం తరం చెందాలంటే మహిళల ఆర్థిక శక్తిని ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 30 లక్షల కోట్ల విలువైన ముద్ర రుణాల్లో 70 శాతం లబ్ధిదారులు మహిళలేనని చెప్పారు. దేశంలో పదేండ్లుగా మహిళా స్వయం సహాయక గ్రూపులకు చెందిన మహిళల సంఖ్య 10 కోట్లు దాటిందని తెలిపారు.

# సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోండి : హరీశ్ రావు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ట్విట్టర్ వేదికగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ ఏడాది సన్ ఫ్లవర్‌కు మద్దతు ధర క్వింటాల్‌కు రూ.6,760 ఉండగా రైతులు రూ.5 వేల లోపే అమ్ముకుంటున్నారు. రైతులు మద్దతు ధర లేక క్వింటాల్‌కు రూ.2వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగులో చేసిని విష యాన్ని గుర్తు చేశారు. గతంలో మాదిరిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

# మరో రెండింటికి శ్రీకారం

**27 లేదా 29న ముహూర్తం**

**గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు**

**అర్హులం దరికీ లబ్ధి జరిగేలా చూడాలి**

**ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలి**

**దరఖాస్తు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి**

**విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులం దరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అనుమానాలు అపోహలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు



వెం టనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులం దరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్ని ంటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలో నూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్న అర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయమే ఎంతో సంతృప్తిని ఇస్తుంది

–గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలు రైతులకు మేలు

–భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన మంత్రి





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రపంచంలోనే అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయ ఉద్యోగమే ఎంతో సంతృప్తిని ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్ని ఉద్యోగాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసే ఉద్యోగమే మనశ్శాంతిని ఇస్తుందన్నారు.అమెరికాలో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. అక్కడ పది లక్షలు వచ్చినా ఇక్కడ రెండు లక్షలు వచ్చిన సంతృప్తిగా ఉంటుందన్నారు. దేశానికి వెన్నెముక రైతేనని పునరుద్ఘాటించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే దిశగా పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీలు ఎంతో మేలన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ భారతదేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రైతంగంతో పాటు వైరా సత్తుపల్లి నియోజకవర్గాల రైతుల పంటలను కాపాడుతానన్నారు.వరి మిర్చితోపాటు ఈ రెండు నియోజకవర్గాల్లో పామాయిల్ సాగును కూడా విస్తరింప చేయాలని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం కోల్డ్ స్టోరేజ్ ను నిర్మించిన నిర్వాహకులు చావా శ్రీనివాసరావును రైతుల పక్షాన మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి– దయానంద్ మాలోతు రాందాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# మేడారం బయలుదేరిన సమ్మక్క..

## రాత్రికి గద్దెలపైకి చేరనున్న వన దేవత

**మేడారం,అక్షిత బ్యూరో :**

జాతరలో అత్యంత ఉద్విగ్నతకు లోనయ్యే ఘట్టం సమ్మక్క ఆగమనం ప్రారంభమయ్యింది. చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి బయల్దేరింది. గురువా రం అర్ధరాత్రి అమ్మవారు గద్దెపై కొలువుదీరనుంది. గురువారం సాయంత్రం శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాలు, గిరిజన యువతుల నృత్యాల నడుమ సమ్మక్క చిలుకలగుట్ట నుంచి బయలుదేరింది. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్యతో సహా ఐదుగురు పూజారులు చిలకలగుట్టపైకి వెళ్లి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను కిందకు తీసుకొచ్చారు. చిలుకలగుట్ట దిగి గద్దెల వద్దకు బయల్దేరిన సమ్మక్కకు మంత్రి సీతక్క స్వాగతం పలికారు. సమ్మక్క ఆగమనానికి సూచనగా ఆ దేవతను ఆహ్వానిస్తూ ప్రభుత్వం తరఫు అధికారిక లాంఛనాల ప్రకారం జిల్లా ఎస్పీ పి.శబరీశ్ ఏకే–47 గన్‌తో గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ సందర్భంగా చిలుకలగుట్ట ప్రాంతం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. సమ్మక్క మేడారం గద్దెను చేరే అపూర్వ ఘట్టం తిలకించేందుకు భక్తులు వేల కండ్లతో ఎదురుచూస్తున్నారు.

**తల్లులకు ఘనస్వాగతం పలుకుతాం... ఘనంగా సాగనంపుతాం**

మేడారం, మేడారం సమక్క – సారలమ్మ మహా జాతర కీలక ఘట్టానికి చేరిందని మంత్రి సీతక్క తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కోయ పూజారులు ఉపవాసం ఉండి పూజా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి చిలకలగుట్టలో పూజలు ప్రారంభమవుతాయ న్నారు. సమ్మక్క వచ్చే ముందు జిల్లా ఎస్పీ శబరీష్ రెండు రౌండ్లు కాల్పులు జరిపి సమ్మక్కకు స్వాగతం పలుకుతారన్నారు. కంకవణాల మధ్య ఉండే సమ్మక్కకు ఆమె వచ్చే ముందు నీడ ఏర్పాటు కోసం కంకవణం స్థాపన చేస్తామని తెలిపారు. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటున్నామన్నారు. తల్లులకు ఘనస్వాగతం పలుతామని... ఘనంగా సాగనంపుతామని మంత్రి సీతక్క వెల్లడించారు.

# మూడో సారి మోదీ ప్రధాని అవడం ఖాయం

**ఆదిలాబాద్,అక్షిత ప్రతినిధి :**

మూడోసారి కూడా నరేంద్రమోదీ ప్రధాని అవడం ఖాయమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బీజేపీ విజయ సంకల్ప యాత్రలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ... మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ ఇండియా వైపు చూస్తున్నాయన్నారు. ఒకప్పుడు ఇండియాను అవమానించిన అగ్ర రాజ్యాలు ఇప్పుడు మన మెప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని మోదీ సమర్థ వంతంగా ఎదుర్కొన్నారని.. అగ్ర రాజ్యాలన్నీ ఈ విషయంలో చేతులెత్తేసిన సమయంలో ప్రపంచానికి మోదీ అండగా నిలిచారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న. వడ్డేపల్లి రాజేశ్వరరావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి ప్రకాష్ నగర్ వాస్తవ్యులు బావికాడి పద్మ నరసింహ్మ దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యరాజ్, యాదగిరి, ముత్యాలు,పీ.దుర్గాప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివిధ కాలనీలకు, బస్తీలకు చెందిన కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నసిరుద్దీన్ , మార్తాండ నగర్ యూత్ నాయకులు జలీల్ లు శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బషీరుద్దీన్, మహమ్మద్ రషీద్ ఆధ్వర్యంలో గురువారం రోజున కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీలను తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్రం పంపిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమం లో గౌసుద్దీన్, షేక్ ఇబ్రహీం, మహమ్మద్ ఫిరోజ్, చాంద్ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి పత్రాల అందజేత

**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల అల్విన్ కాలనీ డివిజన్,పంచమి కాలనీ కి చెందిన ఏ.ఎస్.జాన్సన్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను సంప్రదించగా



ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి, దాని ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్ ఓ సి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.

# మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

పంజాబ్ హర్యానా బార్డర్ లో రైతులపై రబ్బరు బుల్లెట్ లు కురిపించడంతో యువరైతుశుభకరన్ సింగ్ మరణానికి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి.శుభ్ కరన్ సింగ్ మరణాన్ని ఖండిస్తూ ఎస్ కె ఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఏ.ఐ. కె ఎమ్మెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి.ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు దంతలా రాంబాబు లు పాల్గొనిమాట్లాడుతూ జైజవాన్ - జైకిసాన్ అనే నినాదం ప్రజలను విశేషంగా ఆకర్షించేదని కానీ, నేడు ఆర్ ఎస్ ఎస్, బీ జే పీ మోడీ ప్రభుత్వం జవాన్ లతో కిసాన్(రైతులను) ను కాల్చిచంపుతున్నదని, పంజాబ్ హర్యానా బార్డర్ లో రైతాంగం ప్రజాస్వామ్య బద్ధంగా, గత కరోనా కల్లోల కాలంలో రైతాంగం చేసిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సాగిన పోరాటానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసిందని, ఆ సందర్భంగా రైతులకు కనీస మద్దతు ధర ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల దానికి నిరసంగా,ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ



తిరిగి రైతాంగం ఢిల్లీలో ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే ఆ రైతు ఉద్యమంపై తీవ్రమైన నిర్బంధం,ముళ్ళకంచెలు, రోడ్ల పై ఇనుప మేకులు, టియర్ గ్యాస్, వాటర్ కేనాన్ ల తో దాడులకు పూనుకుంటుందని అందులో భాగంగానే పంజాబ్, హర్యానా బార్డర్ లో రైతులపై రబ్బరు బుల్లెట్ లు విచ్చలవిడిగా ప్రయోగించడం తో శుభకరన్ అనే యువరైతు చనిపోయాడని,అనేక మంది రైతులకు గాయాలు అయ్యాయని ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించి నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగిపోవాలని,రైతు కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలనికేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశ వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థల చేతుల నుండి రక్షించి,రైతాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రధానంగా,మోడీ ప్రభుత్వం గతంలో ఢిల్లీలో రైతులు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాడిన సందర్భంగా రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నట్లు మోడీ ప్రకటించినపుడు రైతులకు కనీస మద్దతు ధర ఇంకా అనేక హామీలు ఇచ్చాడని వాటిని సకాలంలో అమలు చేయనందుననే దేశ రైతాంగం వాటి అమలు కోసం పోరాడుతున్నారని,ఆ పోరాటాన్ని గుర్తించని మోడీ గవర్నమెంట్ అణచివేతకు పూనుకుంటుందని, రైతాంగాన్ని చెల్లాచెదురు చేసి బాయోత్పాతానికి గురిచేస్తూ, అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కే సైదులు, పి. డి. ఎస్. యు రాష్ట్ర ఉపాధ్యక్షు లు, పోలేబోయిన కిరణ్, బి ఓ ఎస్ జిల్లా కార్యదర్శి దేసోజు మధు జిల్లా నాయకులు, దండ శ్రీనివాస్ రెడ్డి, గాలి కృష్ణ, పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు అనారోగ్యంతో మృతి



### పూలమాలవేసి నివాళు లర్పించిన డాక్టర్ చెరుకు సుధాకర్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తొలితరం మరియు మలితరం తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్. డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాలపై ఎత్తుకొని టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు లక్ష్మాపురం గ్రామం నుండి తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఉద్యమాన్ని ముందుండి నడిపించాడు రామన్నపేట మండలంలో రైలు రోకో కార్యక్రమాలు వంట వాపు కార్యక్రమాలు సడక్ బంద్ కార్యక్రమాలు తెలంగాణ బంధు కార్యక్రమాలు జైలు బరో కార్యక్రమాలు ఎన్నోసార్లు బైండోరైనాడు అయినాడు లక్ష్మాపురం నడిబొడ్డున టెంటు వేసుకొని 40 రోజులు నిరాహార దీక్ష చేశాడు తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన ఇలాంటి తెలంగాణ ఉద్యమకారుడినికోల్పోవడం చాలా బాధాకరం పార్టీలకు అతీతంగా గడ్డం స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్,మండల నాయకులు నోముల శంకర్,మారోజు అనంత చారి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో భవాని మెస్ బ్రాంచ్‌ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

-గత 28 ఏండ్లుగా హాటల్ రంగంలో భవాని మెస్





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో విశాల్ మార్టు ఏదురుగా భవాని మెస్ 3 వ బ్రాంచ్ ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.భవాని మెస్ నిర్వాహకులు మొర్ల సత్యనారయణ ఆధ్వర్యంలో ఖమ్మం లో భవాని మెస్ 3 వ బ్రాంచ్ విజయవంతం కావాలని మంత్రి ఆకాంక్షించారు.ఖమ్మం నగరంలో భవాని మెస్ గత 28 ఏండ్లుగా హాటల్ రంగంలో సేవలందిస్తుంది.నాణ్యమైన బోజనం అందిస్తు ప్రజాబిమానం పోందింది.ఖమ్మం జిల్లాలో భవాని మెస్ అంటే తెలియని వారుండరు.బైపాస్ రోడ్డులో నూతన బస్టాండ్ సమీపంలో మరో బ్రాంచి స్థాపించారు.ఈ సంధర్బంగా మోర్ల సత్యనారయణ మాట్లాడుతూ నాణ్యమైన బోజనం అందిస్తామని ఖమ్మం ప్రజలు 3 వ బ్రాంచి ఆదరించాలని కోరారు.

## భారత ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లపై జెఫరీస్ అంచనా

### 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ 2030 నాటికి పది ట్రిలియన్ డాలర్లకు భారత్ మార్కెట్ క్యాపిటలైజేషన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





భారత ఆర్థిక వ్యవస్థ, దాని ఈక్విటీ మార్కెట్లపై అంతర్జాతీయ పెట్టుబడి సలహా సంస్థ జెఫరీస్ ఆశాజనక దృక్పథాన్ని ఆవిష్కరించింది. గత పదేళ్లలో భారతదేశం మౌలిక నిర్మాణాత్మక సంస్కరణలను చూసిందని, ఇది దేశం తన పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి ఫ్రేమ్వర్క్ ను సృష్టించిందని న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ఉన్న జెఫరీస్ సంస్థ తన తాజా నోట్ లో పేర్కొంది. వచ్చే నాలుగేళ్లలో భారత జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, 2027 నాటికి జపాన్, జర్మనీలను వెనక్కి నెట్టి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని పేర్కొంది.స్థిరమైన ఆర్థిక వృద్ధి ప్రక్రియలో, 2030 నాటికి భారత స్టాక్ మార్కెట్ 10 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని జెఫరీస్ అంచనా వేసింది. అమెరికా (44.7 ట్రిలియన్ డాలర్లు), చైనా (9.8 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (6 ట్రిలియన్ డాలర్లు), హాంకాంగ్ (4.8 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.3 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. గత 5-20 సంవత్సరాల కాలంలో భారత ఈక్విటీ మార్కెట్లు డాలర్ పరంగా స్థిరమైన 10% వార్షిక రాబడులను ఆర్జించగలిగాయి. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్పేస్ లో తన ప్రపంచ సహచర దేశాల కంటే చాలా మెరుగ్గా ఉంది. పునరుద్ధరించబడిన మూలధన వ్యయ చక్రం, బలమైన ఆదాయ ప్రొఫైల్ తో , భారత మార్కెట్లు రాబోయే 5-7 సంవత్సరాలలో ఆకర్షణీయమైన వృద్ధిని కొనసాగిస్తాయని సంస్థ పేర్కొంది.ఈక్విటీల్లో గృహ పొదుపులో కేవలం 4.7 శాతం గృహ పొదుపు తో భారత మార్కెట్లు ఇప్పటికీ చొచ్చుకుపోతున్నాయని జెఫరీస్ పేర్కొంది. కాగా, భారతదేశంలో డిజిటల్ పురోగతి సాంప్రదాయ,రిటైల్ పెట్టుబడిదారుల మధ్య రేఖలను మసక బార్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ చేతివేళ్లలో పెట్టుకుని రిటైల్ ఇన్వెస్టర్లు ఇప్పుడు స్టాక్ మార్కెట్లో అపూర్వమైన ప్రాప్యతను అనుభవిస్తున్నారు, తద్వారా పెట్టుబడిదారుల ప్రొఫైల్ ను ప్రజాస్వామ్యీకరించారు. అంతేకాకుండా, రిటైల్ ఇన్వెస్టర్లలో పెట్టుబడుల పట్ల క్రమశిక్షణతో కూడిన విధానాన్ని ప్రతిబింబించేలా సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ (సిప్) విపరీతమైన ప్రజాదరణ పొందాయి. 'రెగ్యులేటర్లు, ఆర్థిక మంత్రిత్వ శాఖ మ్యూచువల్ ఫండ్స్ ద్వారా పెట్టుబడులపై పెరుగుతున్న అవగాహనతో, భారత ఈక్విటీ మార్కెట్లలోకి మరింత పొదుపు చేరుతుందని ప్రవహిస్తుందని మేము ఆశిస్తున్నాము' అని నివేదిక పేర్కొంది.

**భారత్ లో లిస్టింగ్ కావడానికి బహుళజాతి కంపెనీలకు అనువైన సమయం**

బలమైన వృద్ధి గమనం, భారత మార్కెట్ల పెరుగుదల , అధిక రాబడులను ఆర్జించే ట్రాక్ రికార్డ్ విదేశీ పెట్టుబడులను భారీగా ఆకర్షించాలని జెఫరీస్ పేర్కొంది. దక్షిణ కొరియా బహుళజాతి హ్యుందాయ్ ఇండియా తన భారతీయ అనుబంధ సంస్థను జాబితా చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉదాహరణగా చూపుతూ, దేశంలో బలమైన పట్టున్న అనేక బహుళజాతి కంపెనీలు లిస్టెడ్ సంస్థలుగా మారడానికి ఇదే సరైన సమయమని నివేదిక పేర్కొంది. అమెజాన్, శామ్సంగ్, ఆపిల్, టయోటా వంటి పెద్ద గ్లోబల్ కంపెనీలు ఈ దిశగా ఆలోచిస్తే - ఇది భారత ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్లకు గేమ్ ఛేంజర్ కావచ్చు అని అభిప్రాయ పడింది.

**సుస్థిరమైన సంస్కరణలతో బలమైన భవిష్యత్తుకు పునాది**

అధిక వృద్ధికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం చేపట్టిన నిరంతర సంస్కరణలను నివేదిక ప్రశంసించింది. "దేశంలో సులభ వ్యాపారాన్ని (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ప్రోత్సహించే లక్ష్యంతో 2014 నుంచి మోదీ ప్రభుత్వం అనేక సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తోంది. 2017 నాటి చారిత్రాత్మక జిఎస్ టి సంస్కరణ అనేక పన్నుల నిర్మాణాలను ఒక ఉమ్మడి జాతీయ వ్యవస్థగా కుదించింది, ఇది భారతీయ రాష్ట్రాల అంతటా 'యూరోజోన్' శైలి వస్తువులు, సేవల ప్రవాహాన్ని సృష్టించింది. బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి మొండిబకాయిల ప్రక్షాళనను వేగవంతం చేయడంలో 2016 నాటి దివాలా చట్టం కీలకంగా మారింది. 2017 రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ యాక్ట్ (రెరా) విస్తారమైన, అసంఘటిత ఆస్తి రంగాన్ని ప్రక్షాళన చేయడానికి సహాయపడింది" అని నివేదిక పేర్కొంది."పెరుగుతున్న "గత సెప్టెంబర్ లో ఢిల్లీలో జరిగిన జి 20 శిఖరాగ్ర సమావేశం విస్తృత అంగీకార విజయంలో ప్రతిబింబించినట్టుగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల ప్రపంచంలో, భారతదేశం చాకచక్యంగా జి 7 తో మంచి సంబంధాలను కొనసాగించగలిగింది, అదే సమయంలో బ్రిక్స్ సభ్య దేశంగా పూర్తిగా సంతకం చేసింది" అని నివేదిక ముగింపులో జెఫరీస్ పేర్కొంది.

## సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం ఘనంగ నిర్వహించాలి

### లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగ నిర్వహించలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన లంబాడీల గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతిని అన్ని నియోజక వర్గాలలో సాటి గిరిజన శాశన సభ్యులు భోగ్ భండార్ కార్య క్రమం జరిపించి సాంస్కృతికంగా ఐక్యత ను చాటుతూ ఉంటే మీరు ఇంకా ఎప్పుడు చేస్తారని అన్నారు.అసెంబ్లీ సమావేశాల ముందు మాయం అయిన ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఇంకా ఎప్పుడు నియోజక వర్గం కి వస్తారని, ప్రజలు వెయ్యి కండ్లతో వేచి చూస్తున్నారని అన్నారు.తుంట ను పడేసి మొద్దు ను ఎత్తుకున్న గిరిజన లంబాడీ బంజారాల సహోదరులారా మన సంస్కృతి కి ఆది లోనే తుంగ లో తొక్కి ఎలాంటి ఉత్సవ కమిటీ నీ ప్రకటించకుండా, తొలి దశ చర్చలు జాతి మేధావులతో, జాతి పెద్ద లతో, సాధు శాంతులతో, సద్గురువు సేవాలాల్ మహారాజ్ ఆలయ క్షేత్ర పాలకులతో ఎలాంటి చర్చలు చేయకుండా ఇంకా ఎప్పుడు సేవాలాల్ మహారాజ్ జయంతి నీ జరుపుతారని జాతి పెద్దలకు గుర్తు చేశారు.సదరు ఉత్సవ కమిటీ బాధ్యులు , ప్రజా ప్రతినిధులు అలాగే ప్రభుత్వ అధికారులు ఎందుకు నిమ్మకు నీరు ఎత్తనట్లు, నిర్లక్ష్యముగా, సాటి గిరిజన లంబాడీ సోదరుల జాతి గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతిని త్వరిత గతిన జరిపించాలి అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ మనవి చేశారు.



## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం 5వ వార్షికోత్సవం

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కుత్బుల్లాపూర్ మండల్ జగద్గిరిగుట్ట 126 డివిజన్ కొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 5వ వార్షికోత్స మహోత్సవ వేడుకలు గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో చైర్మన్ కంచరి హనుమంత చారి , అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్ చారి,వర్కింగ్



ప్రెసిడెంట్ కేసోజు రాజు చారి,ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి మనోహర్ చారి,ఉపాధ్యక్షులు వలబోజు తిరుపతి చారి , తాటికొండ శ్రీశైలం చారి,కోశాధికారి కర్ణ కంటి శివ రాములు చారి, జాయింట్ సెక్రెటరీ లక్కుంట్ల రమణాచారి, కార్యనిర్వహ సభ్యులు చెల్లోజు రమేష్ చారి , భరత్ చారి, సలహాదారులు బిక్షపతి చారి,ఏ.బ్రహ్మాచారి, వెంకట్ నర్సయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## సన్నూరు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రసాద వితరణ చేసిన ఆలయ పూజారులు

### ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించిన ఎమ్మెల్యే

**అక్షిత న్యూస్ రాయపర్తి**





మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీవారి వార్షిక అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్వామివారి సేశావాహన వేడుకల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డికి మేళా వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం శ్రీస్వయంవ్యక్త వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి తిరుపతి రెడ్డి రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తొర్రురు వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి నియోజకవర్గ నాయకులు పెద్దగాని సోమయ్య విజయపాల్ రెడ్డి బొబ్బాల రమణ రెడ్డి సోమా రాజశేఖర్ తోర్రుర్ మండల అధ్యక్షులు పార్టీ సుంచు సంతోష్ మాజీ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ ముఖ్యనాయకులు సంబంధిత అధికారులు మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మూడవ ఏడాదిలో ఉక్రెయిన్ సంక్షోభం !




ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే ఏ పక్షమూ గెలిచే లేదా ఓడిపోయే స్థితి లేదని మరికొంత కాలం కొనసాగుతుదంటున్నవారు కొందరు. గత ఏడాది ఆర్భాటం చేసి ప్రారంభించిన ఎదురుదాడిలో మొత్తంగా చూసినపుడు ఉక్రెయిన్‌కు మరిన్ని నష్టాలు, కొత్త ప్రాంతాలను కోల్పోవటం, ఆత్మరక్షణలో భారీ సంఖ్యలో ప్రాణాలను బలిపెడుతున్నది. మరోవైపు రష్యా కూడా ప్రాణాలను పెద్ద సంఖ్యలో కోల్పోవటంతో పాటు యుద్ధ సామగ్రిని కూడా భారీగా నష్టపోతున్నది. ఉక్రెయిన్ లొంగుబాటు తప్ప మరే చర్చలూ లేవని పుతిన్ తెగేసి చెప్పాడు. పదేళ్ల నాడు కోల్పోయిన క్రిమియాతో సహా అన్ని ప్రాంతాలను తిరిగి తమకు అప్పగిస్తే తప్ప రాజీ లేదని జెలెన్స్కీ చెప్పటం, ఈ ఏడాది అమెరికా ఎన్నికలు ఉన్నందున ఏడాది పొడవునా పోరు కొనసాగవచ్చు. ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య మూడవ ఏడాదిలోకి ప్రవేశించింది. 2022 ఫిబ్రవరి 24న దాడులు ప్రారంభమైనప్పటికీ 21వ తేదీనే వ్లదిమిర్ పుతిన్ అధికారికంగా ఆదేశాలు జారీ చేశాడు. ఉక్రెయిన్ సరిహద్దుల వైపు రష్యా దళాల అసాధారణ కదలిక ఉన్నట్లు 2021 నవంబరు పదవ తేదీన అమెరికా వెల్లడించింది. ఒకవేళ దాడికి దిగితే బలమైన ఆర్థిక, ఇతర చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని డిసెంబరు ఏడున అమెరికా అధినేత జో బైడెన్ బెదిరించాడు. నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరకుండా నిషేధం విధించాలని పుతిన్ డిసెంబరు 17న ప్రతిపాదించాడు. దాన్ని జెలెన్స్కీ తిరస్కరించాడు. జనవరి 17న తన మిత్ర దేశమైన బెలారస్‌తో సైనిక విన్యాసాలు జరిపేందుకు రష్యా ఆరు వేల మంది సైనికులు, 60 జెట్ విమానాలను పంపింది. తన దళాలను సన్నద్ధం చేసినట్లు జనవరి 24న నాటో ప్రకటించింది. ఫిబ్రవరి 10న పది రోజుల పాటు సాగే మిలిటరీ విన్యాసాలు 2014లో రష్యా స్వాధీనం చేసుకున్న క్రిమియా, ఉక్రెయిన్ సరిహద్దులో ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు తూర్పు ప్రాంతాలపై ఫిబ్రవరి 17న ఉక్రెయిన్ మిలిటరీ విరుచుకుపడింది. అదే నెల 21న పుతిన్ సైనిక చర్యకు ఉత్తర్వులు ఇవ్వటంతో పాటు రెండు ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలు డాటెస్క్, లుహాన్స్కలకు స్వతంత్ర దేశాలుగా గుర్తింపు ఇస్తున్నట్లు కూడా ప్రకటించాడు. 24వ తేదీన దాడులు ప్రారంభమయ్యాయి.

రెండు సంవత్సరాల ఈ సంక్షోభాన్ని స్థూలంగా చూసినపుడు ఉక్రెయిన్‌పై రష్యా పట్టు మరింత బిగిసింది. భారీ ఎత్తున ఆయుధాలు ఇచ్చిన పశ్చిమ దేశాలు ప్రచారం చేసిన మాదిరి ఉక్రెయిన్ ఎదురు దాడులు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. రెండు వైపులా ఎందరు మరణించిందీ ఇంతవరకు విశ్వసనీయమైన ఆధారాలు లేవు. లక్షల్లో ప్రాణ నష్టం ఉంటుందని భావిస్తున్నారు. రష్యా మీద ప్రకటించిన ఆర్థిక, ఇతర ఆంక్షలు దేనికీ కొరగాకుండా పోయాయి. ఈ సంక్షోభం ఇంకా ఎంతకాలం కొనసాగుతుందో తెలియదు. అటు అమెరికా, ఇటు రష్యాలోనూ ఎన్నికల్లో ఇది ఒక ప్రధాన అంశంగా మారనుంది. దీంతో రెండింటికీ ఈ సంక్షోభం ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ సంక్షోభానికి ఎప్పుడు, ఎలా తెరపడుతుంది అన్న చర్చ జరుగుతున్నది. తాజా పరిణామాలను చూద్దాం. తూర్పు ఉక్రెయిన్‌లోని అడీవికా ప్రాంతాన్ని రష్యన్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. జన నష్టాన్ని నివారించేందుకు తామే ఖాళీ చేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించుకుంది. గత ఏడాది మే నెల తరువాత రష్యన్లకు ఇది పెద్ద విజయంగా చెబుతున్నారు. తగిన సంఖ్యలో మిలిటరీ ఉన్నా వారి దగ్గర మందుగుండు లేకనే ఇది జరిగిందని వార్తలు. అడీవికా పతనం కాగానే తమ వద్ద ఉన్న శతఘ్నులను మొత్తం ఇస్తామని డెన్మార్క్ ప్రకటించింది. మీరు ఇచ్చినా వాటిని వెంటనే వినియోగించే స్థితిలో లేమని ఉక్రెయిన్ చేతులెత్తేసింది. గత రెండు రోజులుగా రష్యా మరిన్ని దాడులకు పూనుకుంది. మ్యూనిచ్ నగరంలో జరుగుతున్న భద్రతా సమావేశంలో జెలెన్స్కీ మాట్లాడుతూ 'దయచేసి యుద్ధం ఎప్పుడు ముగుస్తుందని మమ్మల్ని అడగకండి, మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి, పుతిన్ ఇప్పటికీ కొనసాగించటానికి ఎలా వీలవుతున్నదో చూడండి' అని ఐరోపా సమాఖ్యతో అన్నాడు. ఈ సంక్షోభంలో తాము తటస్థంగా ఉన్నామని చైనా మరోసారి స్పష్టం చేసింది. ఐరోపాకు రష్యా ముప్పు కొనసాగుతూనే ఉందని, అది కొన్ని నెలలు, సంవత్సరాలు, ఒక తరం వరకు ఉండవచ్చని బ్రిటన్ లేబర్ పార్టీ నేత డేవిడ్ లామీ అన్నాడు. ఉక్రెయిన్ ఇప్పుడు జీవన్మరణ స్థితిలో ఉందని, దాని భవితను నిర్ణయించేది తామేనని పుతిన్ ప్రకటించాడు. మరో పద్దెనిమిది నెలల పాటు ఉక్రెయిన్ పౌరులకు వీసాలను పొడిగిస్తున్నట్లు బ్రిటన్ తెలిపింది. దీన్నిబట్టి పశ్చిమ దేశాలకు ఈ సమస్య పరిష్కారం పట్ల ఆసక్తి లేదన్నది స్పష్టమౌతోంది. రెండు సంవత్సరాల తరువాత రష్యాను శత్రు దేశంగా చూస్తున్నప్పటికీ ఐరోపాలో యుద్ధ ఆయాసం కనిపిస్తోంది. ఉక్రెయిన్‌కు రానున్న రోజుల్లో విజయాలు సంభవిస్తే ఫరవాలేదు. లేకుంటే మరింత నీరసం, దాన్నుంచి ఎందుకీ తలనొప్పి అనే భావం కూడా తలెత్తవచ్చు. మొత్తం మీద ఎన్ని మల్లగుల్లాలు పడినా నాటో కూటమి ఐక్యంగానే ఉంది. ఫిన్లండ్ కొత్తగా చేరగా స్వీడన్ ఆ బాటలో ఉంది. ఉక్రెయిన్‌లో రష్యా గెలిస్తే అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థ వైపు తిరిగే మలుపు పశ్చిమ దేశాల ప్రయోజనాల ఫణంగా జరుగుతుందని భావిస్తున్నారు. బాల్టిక్ దేశాలు ఉక్రెయిన్‌కు గట్టి మద్దతు ఇవ్వాలని కోరుతుండగా నాటోలోని హంగేరి, స్లోవేకియా పెదవి విరుస్తున్నాయి. నెదర్లాండ్స్, స్లోవేకియాలో గతేడాది జరిగిన ఎన్నికలు నాటో ఐక్యత మీద ప్రశ్నలను ముందుకు తెచ్చాయి. ఉక్రెయిన్‌కు యాభై నాలుగు బిలియన్ డాలర్ల అదనపు సాయం అందించాలన్న ప్రతిపాదనను అడ్డుకొనేందుకు హంగేరీ ప్రయత్నించింది. ఇప్పటి వరకు చూస్తే జెలెన్స్కీ దళాలకు తాము ఇచ్చిన ఆధునిక ఆయుధాలను ఉపయోగించటంలో నాటో దేశాలు శిక్షణ ఇస్తున్నాయి తప్ప ముందే చెప్పినట్లు ప్రత్యక్షంగా పాల్గొనటం లేదు.

## గృహ రుణాల్లో పటిష్ట వృద్ధి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెల్లడి




**ముంబయి :**

ప్రయివేటు రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గృహ రుణాల జారీలో మెరుగైన వృద్ధిని కనబర్చుతున్నట్లు తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి విలీనం తర్వాత మరింత పటిష్ట పెరుగుదల చోటు చేసుకుందని పేర్కొంది. 2023 డిసెంబర్‌తో ముగిసిన చివరి రెండు త్రైమాసికాల్లో రెండంకెల వృద్ధి నమోదు చేసినట్లు పేర్కొంది. రెండు సంస్థల విలీనం తర్వాత గృహ రుణాల మార్కెట్‌లో 18 శాతం నుంచి 20 శాతం వాటాకు పెరిగినట్లు తెలిపింది. 2050 నాటికి దేశంలో 90 కోట్ల నివాసాల అవసరం ఉండొచ్చని అంచనా వేసింది. గృహ రుణాలకు డిమాండ్ పెరుగుతుందని పేర్కొంది.

## కేర్ హాస్పిటల్స్ చీఫ్ సేల్స్‌గా షాలాబ్ దంగ్

**హైదరాబాద్ :**

కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్‌గా షాలాబ్ దంగ్ నియమితులయ్యారు. వివిధ రంగాల్లో ఆయనకు రెండున్నర దశాబ్దాల అనుభవం ఉందని ఆ సంస్థ తెలిపింది. కేర్ హాస్పిటల్స్‌లో చేరక ముందు ఆయన పోర్టిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్‌లో ఇంటర్నేషనల్ హెడ్‌గా పని చేశారని పేర్కొంది.



# జీలో రూ.2వేల కోట్ల నిధుల మళ్లింపు..!

### సెబీ దర్యాప్తు14 శాతం పడిపోయిన షేర్ ధర

**ముంబయి :**




జీ ఎంటర్‌టైన్‌మెంట్‌లో రూ.2,000 కోట్ల నిధుల మళ్లింపు జరిగిందని రిపోర్టులు వస్తోన్నాయి. ఆ సంస్థ ఆర్థిక అవకతవకలను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఇటీవల గుర్తించి విచారణ ప్రారంభించిందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్టులో పేర్కొంది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2,000 కోట్లు (241 మిలియన్ డాలర్లు) అక్రమంగా తరలించినట్లు వెల్లడయ్యిందని సమాచారం. ఇది సెబీ తొలుత అంచనా వేసిన దాని కంటే 10 రెట్లు ఎక్కువని తెలుస్తోంది. ఈ అంశమై జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబీ వివరణ కోరినట్లు తెలుస్తోంది. దీనిపై జీ, సెబీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. సుభాష్ చంద్ర, గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబీ గతకొంతకాలంగా దర్యాప్తు జరుపుతోంది. తాజాగా మరింత సమాచారం బయటికి రావడంతో బుధవారం బిఎస్ఇలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఏకంగా 14.77 శాతం పతనమై రూ.28.50కు పడిపోయింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (సోనీ ఫిక్చర్స్ నెట్‌వర్క్) రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పంద విలువ రూ.83వేల కోట్లుగా ప్రకటించాయి. 2021 డిసెంబర్ 22న ఈ ఒప్పందం కోసం సంతకాలు చేసుకోగా.. ఇటీవల సోనీ పిక్చర్స్ ఈ డీల్ రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. కాగా.. దీన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వస్తోన్న వార్తలను తాజాగా జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఖండించింది.

## కోల్ ఇండియా రూ.16,500 కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ :**

దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.16,500 కోట్ల పైగా పెట్టుబడుల వ్యయం చేయనుందని బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా 80 శాతం వాటా కలిగి ఉంది. "2023-24కు గాను సిఐఎల్, ఎన్ఎల్‌సిఐఎల్ సంస్థలు మరోమారు తమ పెట్టుబడుల లక్ష్యం కంటే ఎక్కువగా వ్యయం చేస్తున్నాయి. రెండు సంస్థలు కూడా భారత వృద్ధిలో కీలక భాగస్వామ్యం అవుతున్నాయి." అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఎన్ఎల్‌సి ఇండియా రూ.2,880 కోట్ల పెట్టుబడుల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కాగా మంత్రిత్వ శాఖ రూ.21,030 కోట్ల పెట్టుబడుల లక్ష్యాన్ని పెట్టుకుంది. గడిచిన కొన్ని ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు సంస్థలు అంచనాలు మించి పెట్టుబడులు చేస్తున్నాయి. 2021-22లో కోల్ ఇండియా, ఎన్ఎల్‌సిఐఎల్‌లు వరుసగా 104.88 శాతం, 123.33 శాతం చొప్పున పెట్టుబడుల లక్ష్యాన్ని చేరాయి. 2022-23లో ఇరు సంస్థలు 113 శాతం లక్ష్యాన్ని నమోదు చేశాయి.



## భారత్‌లో 250 ఉద్యోగులపై నోకియా వేటు




**న్యూఢిల్లీ :**

నోకియా కంపెనీ భారత్‌లో 250 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనుంది. సంస్థ పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలు, పొదుపు చర్యల్లో భాగంగా సిబ్బందిపై వేటు వేయాలని నిర్ణయించింది. నోకియా 5జీ టెక్నాలజీ పట్ల భారత్‌లో డిమాండ్ తగ్గడంతో కంపెనీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని సమాచారం. నోకియా టెక్నాలజీపై గతంలో భారీగా వెచ్చించిన కొన్ని బడా దేశీ కంపెనీలు ప్రస్తుతం దీనిపై ఇది వరకు స్థాయిలో ఖర్చు చేసేందుకు మొగ్గు చూపకపోవడంతో సిబ్బందిని తగ్గించుకోవాలని చూస్తోందని తెలుస్తోంది.

## ఎఐసిటిఇతో సర్వీస్‌నౌ జట్టు

**హైదరాబాద్ :**

ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ)తో




భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రముఖ డిజిటల్ వర్క్‌ఫ్లో కంపెనీ సర్వీస్‌నౌ ప్రకటించింది. దీంతో తమ సర్వీస్‌నౌ వేదికపై తొలి ఏడాదిలో 10వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొంది. ఇందుకోసం ఎఐసిటిఇతో అవగాహన ఒప్పందం (ఎంఒయు)పై సంతకం చేసినట్లు పేర్కొంది. దీంతో వచ్చే మూడేళ్లలో 25,000 మంది విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సర్వీస్‌నౌ చీఫ్ స్ట్రాటజీ, కార్పొరేట్ వ్యవహారాల అధికారి నిక్ ట్జిట్జోన్ పేర్కొన్నారు. టెక్, డిజిటల్ రంగంలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

# చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు-చేర్యాల సిఐ ఎల్.శ్రీను




**చేర్యాల,ఫిబ్రవరి 22 అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం చేర్యాల పట్టణంలోని ప్రజెంటేషన్ స్కూల్ విద్యార్థినిలకు మహిళ రక్షణకు ఉన్న చట్టాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై గురువారం అవగాహన కల్పించిన చేర్యాల సిఐ ఎల్.శ్రీను, హుస్నాబాద్ షీటీం బృందం. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని కష్టపడి చదివితే జీవితంలో ఏదైనా సాధించవచ్చునని సీఐ అన్నారు.షీటీమ్ యొక్క ప్రాముఖ్యత గురించి ముఖ్యంగాసైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల తోపాటు సోషల్ మీడియాలో జరుగుతున్న పరిణామాలు, మైనర్ డ్రైవింగ్, వరకట్నం వేధింపులు తదితర అంశాలపై సమాజంలో జరుగుతున్న నేరాల నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, విద్యార్థులకు చక్కగా వివరించారు. మిమ్మల్ని ఎవరైనా వేధించినట్లయితే వెంటనే 100 కు లేక సిద్దిపేట షీటీం వాట్సాప్ నెంబర్ 8712667434 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ లార్డ్ మేరీ, అధ్యాపకులు, హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మరియు పోలీస్ సిబ్బంది స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

## నూతన చైర్మన్ గా రాములు యాదవ్



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్ పై సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.వేములపల్లి పిఎసిఎస్ లో మొత్తం 13మంది డైరెక్టర్లకు గాను ఒకరు మృతి చెందగా మిగిలిన 12 మంది డైరెక్టర్లు గురువారం డిసిఓ కిరణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్నారు. ఉదయం 11గంటలకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా 11 మంది సభ్యులు తీర్మాణానికి అనుకూలంగా ఓటు వేయడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అనంతరం మధ్యాహ్నం పిఎసిఎస్ నూతన చైర్మన్ ఎన్నిక కోసం ఓటింగ్ నిర్వహించగా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డైరెక్టర్ జడ రాములు యాదవ్ పేరును తాజా మాజీ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ ప్రతిపాదించగా మరో డైరెక్టర్ పిఎసిఎస్వైస్ చైర్మన్ వల్లపుదాసు పద్మ ఆమోదం తెలపడంతో ఇతర సభ్యులేవ్వరు పోటీకి రాకపోవడంతో జడ రాములు యాదవ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది.ఈ కార్యక్రమంలో డిసిఓ సూపరిండెంట్ విజయ్ కుమార్, సీనియర్ ఇన్సీపెక్టర్ స్వామి, జూనియర్ అసిస్టెంట్ సుభాన్, సిఈఓ రవీందర్ రావు, డైరెక్టర్లు చిర్ర సాంభ మూర్తి, మాలి శంకర్ రెడ్డి, శ్రీలత, లక్ ప్రకాష్, పాపయ్య, ప్రభాకర్ రెడ్డి,, మధుసూదన్ రెడ్డి, లచ్చిరెడ్డి, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణంలోని 220 కే వి సబ్ స్టేషన్ లో గత రాత్రి జరిగిన అగ్ని ప్రమాద స్థలంను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

## సంఘటన స్థలంలో జిల్లా కలెక్టర్ మరియు ట్రాన్స్ కో అధికారులు



**సిద్ధిపేట ప్రతినిధి 22 ఫిబ్రవరి అక్షిత న్యూస్ :**

సిద్దిపేట పట్టణంలోని 220 కే వి సబ్ స్టేషన్ లో గత రాత్రి జరిగిన అగ్ని ప్రమాద స్థలంను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు, 220 కివి సబ్ స్టేషన్ లో దురదృష్టవసత్తు అగ్ని ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు. సంఘటన స్థలం లో జరిగిన ప్రమాదం గురించి జిల్లా కలెక్టరు మరియు ట్రాన్స్ కో అధికారులతో చర్యలు చేపట్టి పూర్తీ సమాచారాన్ని తెలుసుకోవడం జరిగింది. ప్రమాదంను పక్క వాటికి విస్తరించకుండ విద్యుత్ సిబ్బంది నివారించడం జరిగిందని మంత్రి తెలిపారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన సిస్టం కాబట్టి ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. మంటలను ఫైర్ సిబ్బంది అదుపులోకి తీసుకువచ్చారు, ఇంకా కొంత మేర మంటలను ఫైర్ సిబ్బంది అర్పుతున్నారు,ఎంత మేర నష్టం జరిగింది తరువాత కార్యాచరణ మరియు అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వినియోగదారులకు, రైతులకు, ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్తును పునరుద్ధరించడం జరిగిందని మంత్రి తెలిపారు.



# మళ్లీ అధికారంలోకి వచ్చేది బిజెపియే:



**అక్షిత చిట్యాల**

త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వచ్చేది బిజెపి పార్టీయే అని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీల అమలు పై దృష్టి సారించి పథకాలను అమలు చేయాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయిందని, ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై కమిటీ వేసి నెగ్గు తేల్చాలన్నారు. కేంద్రంలో గత రెండు పర్యాయాలు బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశాల సరసన నిలిచేలా చేయడంలో బిజెపి కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీచందర్ రెడ్డి, మొగులయ్య, పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను జిల్లా నాయకులు అశోక్, నరేష్, జోగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# తాడి చెట్టు మీద నుండి కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

- చికిత్స నిమిత్తం నిమ్స్ కి తరలింపు
- వీరి కుటుంబాన్ని ప్రభుత్వమే అనుకోవాలనీ డిమాండ్

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**



వలిగొండ మండలంలోని జాలు కాలువ గ్రామానికి చెందిన బొడ్డు రాం నర్సయ్య గౌడ్ (58) రోజువారీ కుల వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటం తో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కో ఆపరేటివ్ చైర్మన్ గా రాములు యాదవ్ ఏకగ్రీవం

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**



వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రస్తుత సహకార సంఘం డైరెక్టర్ జడ రాములు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు సహకార సంఘం చైర్మన్ గా ఉన్న జెర్రిపోతుల రాములు గౌడ్ పై సహకార సంఘం సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో 13మంది సభ్యులకు గాను ఒకరు మృతి చెందగా మిగిలిన 12 మంది సభ్యులు గురువారం డిసిఓ కిరణ్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా 11 మంది సభ్యులు తీర్మాణానికి అనుకూలంగా ఓటు వేయడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది.నూతన చైర్మన్ ఎన్నిక కోసం ఓటింగ్ నిర్వహించగా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డైరెక్టర్ జడ రాములు యాదవ్ ఒక్కరే బరిలో నిలువగా ఇతర సభ్యులేవ్వరు పోటీకి రాకపోవడంతో జడ రాములు యాదవ్ ఎన్నికఏకగ్రీవం అయింది. నూతన చైర్మన్ గా ఎన్నికైన జడ రాములు యాదవ్ ను సహకార సంఘం కార్యదర్శి రవీందర్ రావు, మాజీ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, వైస్ చైర్మన్ పద్మ, డైరెక్టర్లు చిర్ర సాంభమూర్తి, మాలి శంకర్ రెడ్డి, శ్రీలత, లాక్ ప్రకాష్, పాపయ్య, ప్రభాకర్ రెడ్డి,, మధుసూదన్ రెడ్డి, లచ్చిరెడ్డి, బాలాజీనాయక్ అభినందనలు తెలిపారు.

# ఆరే కటిక సంఘం అధ్యక్షుడిగా రఘునాధ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆరెకటిక సంఘం సమావేశం గురువారం సంఘం భవనంలో నిర్వహించి నూతన అధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డబ్బికార్ రఘునాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా మొండికార్ బాలాజీ, సహాయ ఉపాధ్యక్షుడిగా చిలుకూరి భానుప్రకాష్,



కార్యదర్శిగా అండేకార్ గణేష్, సహాయ కార్యదర్శిగా టింగ్లికార్ రాజు, అండేకార్ రమేష్,, కోశాధికారిగా చిలుకూరి ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడిగా ఎన్నికైన రఘునాథ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఆరెకటిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తమ వంతు పోరాటాలు నిర్వహిస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ కు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ఈ నెల 23న దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పరిధిలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించనున్నారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు. 23ఉదయం 8గంటలకు క్యాంపు ఆఫీస్ల నుండి బయలు దేరి 10:30 దామరచర్లలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి,10:45 నుండి ఒంటి గంట వరకు పవర్ ప్లాంట్ సందర్శించి టీఎస్ జెన్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, విశ్రాంతి అనంతరం మధ్యాహ్నం దామరచర్ల నుండి హైదరాబాద్ కు బయలు దేరుతారని పర్యటన షెడ్యూల్ లో పేర్కొన్నారు.

# మూసాపేటలో పాత భవనం కూల్చివేస్తుండగా వ్యక్తి మృతి.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



మూసాపేటలో నూతన భవనం నిర్మించేందుకు పాత నివాసం కుల్చుతున్న సమయంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముందు రోజు ఇంటి యజమాని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ అందరిని కాళీ చేపించి తెల్లవారు కూల్చివేత పనులు చేపట్టడం జరిగింది. అదేకుంటున్న స్వామి రెడ్డి అనే వ్యక్తి విషయం తెలియక రాత్రి వచ్చి ఇంట్లో నిద్రించాడు. విషయం తెలియక కూల్చివేతలు చేపట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# 150 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్న అధికారులు



**చేర్యాల,ఫిబ్రవరి 22 అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా చేర్యాల పట్టణ పరిధిలోని రొల్లబండా శివారూ లో సుమారుగా 150 బస్తాలా రెషన్ బియ్యం అక్రమంగా నిల్వా చేసి ఉన్న సమాచారం మేరకు, గురువారం టాస్క్ పోర్స్ ఇన్స్పెక్టర్ సిబ్బంది, జిల్లా సివిల్ సప్లయ్ అదికారి మరియు చేర్యాల మండల గిర్దవరి లు కలసి డంపు చేసిన150 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకోవడము జరిగింది. పట్టుకున్న రేషన్ బియ్యం ను సివిల్ సప్లయ్ గోదామ్ కి తరలించి, బియ్యం డంపు చేసిన వారిపై కేసు నమోదైనట్లు ఆర్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్



**నాంపల్లి, అక్షత న్యూస్:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్ తనిఖీ కార్యక్రమం నాంపల్లి మండల కేంద్రంలో అధికారులు నిర్వహించారు. 2021డిసెంబరు నుంచి 2023 మార్చి వరకు ఉపాధి హామీలో పని చేసిన కూలీల వివరాలు ఇంటింటికి తిరిగి తెలుసుకొని డబ్బులు వారి అకౌంట్లో పడ్డాయా లేదా అని తెలుసుకున్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు హాజరై ఎలాంటి సందేహాలున్న తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ అధికారులు కవిత, కళ్యాణి, నవనీత,శాహిద్, స్థానికులు ఎదుళ్ల రాజు, గాదేపాక దేవేంద్ర మణీ, బిక్షమయ్య, యాదయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

## డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓకు బాధితుడు ఎంసిపీఐయు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు అవసరం లేకున్నా స్టంట్లు వేసి రోగులను మోసం చేస్తున్నారని మిట్టగనుపుల ప్రవీణ్ కుమార్, ఎంసిపీఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్యలు గురువారం మిర్యాలగూడ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ



డాక్టర్ కేసా రవికి ఫిర్యాదు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని సాక్ష్యాధారాలతో వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రి లో 6 మే 2023న అవసరం లేకున్నా వైద్య పరీక్షలకు రూ.15000లు, 1,90,000లక్షలు స్టంట్లకు తీసుకున్నారని ఆరోపించారు. తిరిగి 2 నెలలకు ఛాతి నొప్పి రాగా ఖమ్మం, హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లగా నాణ్యత లేని స్టంట్లు వేశారని పేర్కొన్నారన్నారు. తనకు డాక్టర్ సంపత్ కుమార్, ఆసుపత్రి డైరెక్టర్ సైదిరెడ్డి వల్ల మళ్లీ అనారోగ్యానికి గురయ్యానని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు పాఠశాల ఆవరణలో కలియ తిరుగుతూ వంటగదిని పరిశీలించారు తరగతి గదిలోకి వెళ్లి పిల్లలతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకొని మంచిగా చదువుకోవాలని సూచించారు. మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో గల బాలికల గురుకుల పాఠశాలను గురువారం నాడు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

# బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**



మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో గురువారంరోజు మెటల్ రోడ్డు తో పాటు టికే తండాకు వెళ్లేందుకు నిర్మించే బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాయపర్తి మండల పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల మండలం వాడపల్లిలో మహాశివరాత్రి నిర్వహణపై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గురువారం సమీక్షించారు. వాడపల్లి క్రిష్ణా నది తీరంలో గల శ్రీ మీనాక్షీ అగస్తేశ్వర స్వామి ఆలయాన్ని బిఎల్ఆర్ దర్శించుకున్నారు. మహాశివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై ఆలయ కమిటీకి, గ్రామ నాయకులకు తెలిపారు. మహాశివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు పార్కింగ్, స్నానాలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# విద్యాసంస్థలకు నేడు (శుక్రవారం) సెలవు....జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య.....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం నాడు, నేడు 23-03-2024 అనగా (శుక్రవారం) మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతర సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు నేడు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పేర్కొన్నారు. అదే విధంగా మార్చి 9న వర్కింగ్ డేగా ఆయన పేర్కొన్నారు. ఇతర ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

# మెగా హెల్త్ క్యాంపులో రోగులకు పరీక్షలు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. వైద్యులు బిపి, ఇసిజి, జిఆర్బిఎస్, బిఎండి పరీక్షలు నిర్వహించారు.

# రైల్వే క్వార్టర్స్ లో చోరి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రూరల్ పోలీస్ సస్టేషన్ పరిధిలోని రైల్వే స్టాఫ్ క్వార్టర్స్ లోని 50/1ఇంట్లో దొంగలు పడి సుమారు 16 గ్రాముల బంగారు నగలను చోరికి గురయ్యాయి. సర్వక్ దీపక్ జేయదో అనే రైల్వే ఉద్యోగి ఇంట్లో దొంగలు పడి బీరువాలోని 16 గ్రాముల బంగారు నగలను దొంగలించారని రూరల్ పోలీసులు తెలిపారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# రూ. 1.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అందోలు, అక్షిత ప్రతినిధి :**

అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్ పల్లి మండలంలోని గొర్రెకల్ నుండి గౌతాపూర్ రోడ్డు కు రూ.1.30 కోట్లు గొర్రెకల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు రూ.20 లక్షలు. ఖాదీరాబాద్ గ్రామంలో రూ.25 లక్షలతో కూడిన అభివృద్ధి పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గురువారము గ్రామ కాంగ్రెస్ నాయకులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ జ్యోషి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు గ్రామాల అభివృద్ధికి మంత్రి పెద్దపీట వేస్తున్నారన్నారు. గౌతాపూర్ గొర్రెకల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని వాగ్దానం చేయడంతో మెటల్ రోడ్డు నిర్మాణానికి కోటి 30 లక్షలు మంజూరు చేసి పనుల ప్రారంభానికి ఆదేశాలు ఇవ్వడంతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా గొర్రెకల్ నుండి మోడల్ స్కూల్ వరకు రోడ్డు గొర్రెక్కల నుండి భూత్పూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శిపుల్లయ్య, మాజీ సర్పంచులు వీరిశెట్టి వీరన్న, హేమలత అమృత రావు, మేడికుంద మాజీ ఎంపీటీసీ శంకరప్ప, కాంగ్రెస్ నాయకులు వీరిశెట్టి సిద్ధప్ప, పోలీస్ చంద్రశేఖర్. హర్షవర్ధన్ రెడ్డి. లింగారెడ్డి, బసంత్ రావు, మల్లన్న కాడి మల్లప్ప, బోయిని సత్యం, బోయని వీరయ్య,బోయిని బసవరాజు, టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కట్ చేస్తే.. సస్పెండ్

## విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించేది లేదని హెచ్చరిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ పీక్ సీజన్కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

# గద్దెపైకి సమ్మక్క తల్లి రాక

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

డప్పు చప్పుళ్లు.. కోయల నృత్యాలు.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ సారలమ్మ మేడారం గద్దెపైకి బుధవారం చేరుకుంది. ఫలితంగా మేడారం మహాజాతర లాంఛనంగా ప్రారంభమైంది. సారలమ్మను గద్దెకు తీసుకొచ్చే కార్యక్రమం బుధవారం ఉదయం ఆమె వెలసిన కన్నెపల్లి ఆలయం నుంచే ఆర్భాటంగా మొదలైంది. ఆలయాన్ని శుద్ధి చేసి.. ముగ్గులతో అలంకరించిన అనంతరం ఆదివాసీ పూజారులు సాయంత్రం ఏడుగంటల దాకా ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మ తల్లి రూపంలో ఆలయం నుంచి బయటకు వచ్చిన పూజారి సారయ్య.. భక్తుల మొక్కుల సమర్పణ నడుమ మేడారం దిశగా కదిలారు. కన్నెపల్లి నుంచి రెండు కిలోమీటర్ల దూరం దారిపొడవునా భక్తులు బారులుతీరి హారతులిచ్చారు. రాత్రి 12.11 గంటలకు సారలమ్మ గద్దెకు చేరుకుంది. మహబూ బాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ నుంచి పగిడిద్ద రాజు, కొండాయి నుంచి గోవిందరాజును కూడా గద్దెలపైకి చేర్చారు. అంతకుముందు పగిడిద్దరాజు-సమ్మక్క కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇక మేడారం జాతర రెండో రోజు మరింత ప్రత్యేకం. సారలమ్మ గద్దెకు చేరుకోగా సమ్మక్క గురు వారం గద్దెపైకి రానుంది. సమ్మక్క ఆగమనం కోసం ఉదయమే ఏర్పాట్లు మొదలవుతాయి. తొలుత మేడారంలోని సమ్మక్క గుడిని శుద్ధి చేస్తారు. మామిడి తోరణాలు కడతారు. శక్తిపీఠాన్ని ఎర్రమన్నుతో అలికి ముగ్గులు వేస్తారు. పూజారులు అడవికి వెళ్లి వెదురు వనం, అడెరాలు తెచ్చి గద్దెపై నిలుపుతారు. ఆడెరాలను పసుపు, కుంకుమతో అలంకరిస్తారు. సాయంత్రం ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలో పూజారుల బృందం చిలుకల గుట్ట సమీపంలోకి వెళతారు. అక్కడి నుంచి గుట్టపైకి ప్రధాన



పూజారి ఒక్కరే వెళతారు. అక్కడ ఉన్న సమక్క రూపమైన కుంకుమ భరిణ, ఇతర పూజా సామగ్రిని శుద్ధి చేసి కృష్ణయ్య ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. ఈ పూజాతంతు అంతా గోప్యంగా జరుగుతుంది. ఆ తర్వాత పూజారి తల్లి స్వరూపాన్ని తీసుకొని కిందకు వస్తున్నట్లు సంకేతం ఇస్తారు. తల్లిని తీసుకొని ఆయన కిందకు దిగగానే అక్కడ మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు.. సమ్మక్కకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లికి గౌరవ సూచకంగా ఎస్పీ గాల్లో మూడు రౌండ్లు తుపాకీని పేల్చుతారు. గుట్టపై నుంచి సమ్మక్క కిందకు ఏతెంచే వరకు గుట్ట కింద ఆదివాసీ కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తారు. డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తారు. ఆట పాటలతో అలరిస్తారు. పూజారులు సమ్మక్క తల్లితో కిందకు దిగిన తర్వాత అత్యంత వేగంగా మేడారం గద్దెవైపు కదులుతారు. దారి పొడవునా భక్తులు బారులుతీరి నిల్చుంటారు. మంగళహారతులు పడతారు. కోళ్లు, గొర్రెలను బలిస్తారు. వీలైనంత మేరకు రాత్రి 9-10 గంటల మధ్య సమ్మక్కను గద్దెపైకి పూజారులు తీసుకువచ్చేలా జిల్లా యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. సమ్మక్క గద్దెపైకి చేరుకోవడంతో జాతర మరోస్థాయికి చేరుతుంది.


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# సహజంగా కనిపించడం ఇష్టం

కెరీర్ ఆరంభంలో తాను కొన్ని విచిత్రమైన అనుభవాలను ఎదుర్కొన్నానని, దర్శకులు తన పాత్ర విషయంలో ఏం చెబుతున్నారో అర్థమయ్యేది కాదని చెప్పింది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాటి అనుభవాలను పంచుకుందీ భామ. ఆమె మాట్లాడుతూ 'కెరీర్ తొలినాళ్లలో ఓ సినిమా ఆడిషన్‌కు వెళ్లాను. దర్శకుడు సినిమాలోని పాత్ర గురించి ఏం చెబుతున్నారో అర్థం కాలేదు. ఓ లుక్ టెస్ట్‌కు వెళ్లినప్పుడు కూడా ఫొటోగ్రాఫర్ నాకు ఆ పాత్ర సూట్ కాదన్నట్లుగా మాట్లాడాడు. ఆ తర్వాత ఆయనే వచ్చి క్షమాపణ చెప్పాడు. ఇలాంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి' అని తెలిపింది. అయితే సినిమాల విషయంలో తనకు కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయని, తన పాత్ర విషయంలో దర్శకుడితో పాటు తన టీం కూడా సహాయం చేస్తుందని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. 'కొందరు నన్ను బరువు తగ్గితే బాగుంటుందని చెబుతుంటారు.








# పవర్‌ఫుల్ పోలీస్ 'భీమా'

గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకుడు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకానుంది. బుధవారం ఈ సినిమా టైటిల్ సాంగ్ 'గల్లీ సౌండుల్లో' విడుదలైంది. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ స్వరపరచిన ఈ పాటను సంతోష్ వెంకీ ఆలపించారు. గోపీచంద్ పాత్ర స్వభావాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. నేరస్థులను భయపెట్టే ఓ స్ట్రిక్ట్ పోలీసాఫీసర్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తూ మాస్ బీట్‌లో ఈ పాట ఆకట్టుకుంది. ఈ చిత్రంలో గోపీచంద్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపిస్తారని..మాస్, ఫ్యామిలీ, యాక్షన్ అంశాల కలబోతగా సినిమాను తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: స్వామి జె గౌడ, సంగీతం: రవి బస్రూర్, సంభాషణలు: అజ్జూ మహంకాళి, దర్శకత్వం: ఏ.హర్ష.


# పుత్రోత్సాహంలో నిఖిల్

యువ హీరో నిఖిల్ తండ్రయ్యారు. ఆయన సతీమణి డాక్టర్ పల్లవి బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ శుభవార్తను నిఖిల్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటోలను షేర్ చేశారు. 'మా ప్రేమకు గుర్తుగా ఈ చిన్నారిని మా జీవితాల్లోకి ఆహ్వానిస్తున్నాం. సెలబ్రేషన్స్ చేసుకోవాల్సిన తరుణమిది' అంటూ నిఖిల్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. నిఖిల్, పల్లవిల వివాహం 2020లో జరిగింది. 'కార్తికేయ-2' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపును తెచ్చుకున్నారు నిఖిల్. ప్రస్తుతం ఆయన 'స్వయంభూ' చిత్రంలో నటిస్తున్నారు. దీనితో పాటు 'ది ఇండియా హౌస్' 'కార్తికేయ-3' చిత్రాలకు సన్నాహాలు చేసుకుంటున్నారు.



దివినుంచి దిగివచ్చిన తారలా మెరిసిపోతున్న ప్రియాంక మోహన్

# వరంగల్ టిక్కెట్ డా.జేఎస్ పరంజ్యోతిదే ?




- అధిష్టానం మదిలో ... డా.జేఎస్ పరంజ్యోతి
- వరంగల్ ఎంపి రేసులో కాంగ్రెస్ అభ్యర్థిగా పరిశీలన
- జయశంకర్ సర్ శిష్యరికం
- విద్యావేత్త..దళితజాతి ఆశాకిరణం డా.జేఎస్ పరంజ్యోతికి పెద్దల అండ



వరంగల్, అక్షిత బ్యూరో :

**విద్యావేత్త...సామాజిక వేత్త...ఎస్సీల్లో అత్యధిక జనాభా కల్గిన మాదిగ సామాజిక వర్గానికి చెంది ఉండి విద్యారంగంలో విశిష్ట సేవలందించిన వ్యక్తిగా డా.జేఎస్ పరంజ్యోతి పేరొందాడు. విద్యారంగంలో విశిష్ట సేవలందించి ఎంతో మంది విద్యార్థుల భవితకు భరోసా నిచ్చారు. పేదల చదువులకు కొండంత అండగా నిలిచి విద్యారత్నగా కీర్తిని ఆర్జించాడు. నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తి.జయశంకర్ సర్ శిష్యరికంలో మెలిగిన వ్యక్తి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు సాగిన తెలంగాణ ఉద్యమ సంగ్రామంలో పరంజ్యోతి క్రియాశీలక పాత్ర పోషించారు. 1977లో వరంగల్ లోని సికెయం కళాశాలలో జన్ను పరంజ్యోతి డిగ్రీ చదువుతున్నపుడు అప్పటి ప్రిన్సిపాల్ అయిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తో సన్నిహిత సంబ ఒధం కల్గి ఉన్నాడు. ప్రొఫెసర్ జయశంకర్ ని ఆదర్శంగా తీసుకొని ప్రేరణ పొందారు. అంతే కాకుండా విద్య, నాయకత్వం పట్ల అభిరుచిని పెంచుకున్నారు. లైవ్ టూ ఎడ్యూకేట్ ఎడ్యుకేట్ టు లివ్ అనే సిద్ధాంతాన్ని బలంగా విశ్వసించారు.**

18 ఏళ్ల నుండే పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్స్ చెపుతూ విద్యారంగంలోకి అరంగ్రేటం చేశారు. ఎడ్యుకేషన్ ప్రాక్టిస్, రీసెర్చ్ లో 30 సంవత్సరాల అనుభవంతో సమర్థుడైన టీచర్ , అడ్మినిస్ట్రేటర్ , టీచర్ ఎడ్యుకేటర్ గా, ట్రైనర్ గా



చురుకైన మేధావిగా ఉద్భవించారు. పాఠశాల నాలుగు గోడలకే పరిమి తం కాలేదు. ఆయన శామరి ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, స్టడీ స్కిల్స్, గైడెన్స్ తల్లిదండ్రులకు ఎడ్యుకేషనల్, సైకాలజీ, మెథడాలజీ, టెక్నాలజీ, క్లాస్ మెనేజ్మెంట్ స్కిల్స్ ఉపాధ్యాయులకు అనేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్ సిపెప్స్ (కరస్పాండెంట్ ప్రొఫెషనల్ ఎన్‌రిచ్మెంట్ ప్రోగ్రాం) అనే నవల శిక్షణా కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇచ్చారు.

### 1994లో విద్యాచట్టం

జీఓఎంఎస్ నెంబర్ 1 లో సవరణలపై సలహా ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి పరంజ్యోతిని ఆహ్వానించింది. స్టేట్ ప్రైవేట్



స్కూల్స్ అసోసియేషన్ కు వారు ప్రాతినిధ్యం వహించే సలహాదారుల కమిటీలో పరంజ్యోతి కూడా సభ్యులుగా ఉన్నారు.

### సహకారాలు:

పరంజ్యోతి భారతదేశంలోనే మొదటిసారిగా విద్యార్థుల కోసం అకాడమిక్ అచీవ్ మెంట్ ఫైల్స్ ని రూపొం దించారు. టీచర్స్ టైం, ప్రత్యేక బోధన పద్ధతులు, విద్యాబోధనకు అవసరం అయ్యే ఇక్విప్ మెంట్,అడ్మినిస్ట్రేటివ్ రికార్డ్స్ మెరుగుపరిచినారు. ఈ పద్ధతులను ప్రస్తుతం భారతదేశం మొత్తం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.







### విద్యారంగంలో చేపట్టిన బాధ్యతలు:

ఏపీ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ కు ముఖ్య సలహాదారులు వ్యవహరించారు. వరంగల్ జిల్లా అన్ అయిడెడ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా, ఏపీ టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా కొనసాగారు.(నిక్సా) నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ క్వాలిటీ స్కూల్స్ ఇన్ యాక్షన్ 2018 కన్వీనర్ గా, స్టూడెంట్ యూనియన్ సి.కె. యం. కళాశాల వరంగల్ 1979 జనరల్ సెక్రెటరీగా, తెలంగాణ ప్రైవేట్ స్కూల్



అసోసియేషన్ (టెప్సా) వ్యవస్థాపక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. అధ్వకసి నిసా (నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్) వైస్ ప్రెసిడెంట్ గా, నోబల్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా, బేస్ ఎన్జీఓ,షమేరీ ఫౌండేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒయాసిస్ పబ్లిక్ స్కూల్ (సిబీఎస్ఈ) దేశాయిపేట రోడ్, వరంగల్. తెలంగాణలో (1985లో స్థాపించబడినది)చైర్మన్, కరస్పాండెంట్ గా వ్యవహరిస్తున్నారు. 2019 నాటికి ఒయాసిస్ స్టేట్ బోర్డు పదవతరగతి పరీక్షలకు 28 బ్యాచ్ల విద్యార్థులను పంపించింది. ఇప్పటి వరకు మూడు స్టేట్ ర్యాంకులను సాధించింది. 1995లో స్టేట్ 9వ ర్యాంక్ , 2003లో స్టేట్ 15వ ర్యాంక్ సాధించింది. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అనేక ఇతర ర్యాంకులు, అవార్డులు బహుమతులు సాధించింది.

### ఉద్యమ నేపథ్యం :



1980వ సంవత్సరం కాలం నుండే తెలంగాణ అనే నినాదాన్ని తన మదిలో ఉంచుకున్నారు. భావజాలం వేత్త ప్రొఫెసర్ జయశంకర్. నిర్మాణాత్మక దోపిడి తెలంగాణ వెనుకబాటు తనానికి చతుర్ముఖ సిద్ధాంతాల స్ఫూర్తితో విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై మేధోపరమైన చర్చల్లో తను సమయాన్ని వెచ్చించారు. యుక్త వయస్సు నుండే పరంజ్యోతి తెలంగాణ మేధావి దిగ్గజాలైన కాళోజీ, దాశరథి రంగాచార్య, దేవులపల్లి రామానుజారావుల వంటి కవిత ్వాలకు ఆకర్షితుడై వర్తమాన కవిగా ఎదిగారు. ప్రొఫెసర్ జనార్ధన్ తో అనుబంధం ఉంది. ఇతర తెలంగాణ సమకాలీన ఉద్యమకారులతో ఆయన కు సన్నిహిత సంబంధా లు కల్గి ఉన్నాయి. 2000-2001 సంవత్సరంలో జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించి, మునుపెన్నడూ లేని విధంగా అత్యంత వ్యూహాత్మక ప్రణాళికతో ప్రజలను ప్రభావితం చేస్తూ, ప్రతి ఒక్కరిని భాగస్వాము లను చేస్తూ దృఢ సంకల్పంతో 2001లో తెలంగాణ ఉద్యమాన్ని తలకెత్తుకున్నపుడు పరంజ్యోతి... ప్రొఫెసర్ జయశంకర్ నాయకత్వం ద్వారా ఎంతో ప్రేరణ పొందారు. ఉద్యమ ంలో ప్రైవేట్ పాఠశాలలను భాగస్వామ్యం చేయడంలో ప్రధానపాత్ర పోషించారు. విద్యావేత్తలందరిని ఏకం చేశారు. ప్రత్యేకించి సకల జనుల సమ్మె సందర్భంగా పరంజ్యోతి తెలంగాణ ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ లను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చారు. మరియు వరంగల్ లోని తమ ఒయాసిస్ పబ్లిక్ స్కూల్లో తెలంగాణలోని పది జిల్లాలకు చెందిన సుమారు 1500 మంది ప్రైవేట్



పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశాన్ని న్విహించారు.

### సకల జనుల సమ్మె:

సెప్టెంబర్ 2011న న్యూ ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో తెలంగాణ మేధావుల ఫోరంలోని ఎనిమిది మంది సభ్యుల బృందానికి ప్రాతినిధ్యం వహించారు. న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద కొవ్వత్తుల ర్యాలీ, నిరసనకు ఆయన నాయకత్వం వహించారు. సకల జనుల సమ్మె సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులుగా ఉన్న జన్ను పరంజ్యోతిని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, తెలుగు న్యూస్ చానెల్ ప్రత్యేక ప్రసార





చర్చకు ఆహ్వానించి సకల జనుల సమ్మెను నిర్వీర్యం చేయాలని చూసింది. కానీ పరంజ్యోతి ఈ కార్యక్రమంలో పాల్గొని సమాయానుకూల సమాధా నాలతో సకల జనుల సమ్మెను, ప్రైవేట్ పాఠశాలల సమ్మేళనాన్ని సమర్ధించారు. వీరిని మేధావులు, సాధారణ ప్రజలు దీనిని జానపద సాహిత్య సమానంగా భావించారు. విద్యావంతులు, నిరక్షరాస్యులు కూడా తెలంగాణ విముక్తి కోసం ఇచ్చిన పిలుపుతో ప్రజలంతా పాల్గొనేలా ప్రేరేపించింది.కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ సుబ్రమణ్యస్వామి, ఇతర జాతీయ నాయకులతో సంబంధాలు కల్గి ఉండిన వ్యక్తి. తెలంగాణ మేధావుల



ఫోరం తెలంగాణ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషను ప్రాతినిధ్యం వహించారు. 2012 ఆగస్టు 2న హైదరాబాద్లో జరిగిన తారామతిలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత చిన్న రాష్ట్రాల ఫోరమ్ సమావేశాన్ని నిర్వహించారు.

మేధావి వక్తగా మీడియాలో, రేడియోలో, టీవీ చానెల్స్ లో జనాధరణ పొందారు.

పరంజ్యోతిని ప్రముఖ టివి చానెల్స్ అయిన ఈటీవీ, టీవీ9, దూరదర్శన్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మొదలైన గుర్తింపు పొందిన ఎన్నో చానెల్స్ లైవ్ డిబేట్స్ కు ఆహ్వానిం చాయి. విద్యార్థుల పరీక్షలు, పాఠ్యాంశాలు, సమస్యలకు సంబంధించి విద్యపై మేధోపరమైన చర్చలు ఇతర సమకాలిన సమస్యల గురించి లైవ్ డిబేట్లో









చర్చించారు.

కీ నోట్స్ స్పీకర్, ప్రొఫెషనల్ ట్రైనర్ మోటివేటర్:

పరంజ్యోతి అనుభవజ్ఞులైన అడ్మినిస్ట్రేటర్ ప్రఖ్యాత విద్యావేత్త బెంగుళూరు హైదరాబాద్లో జరిగిన ఆల్ ఇండియా ప్రిన్సిపల్స్ కమిటీ కీలక సందేశాన్ని అందించడానికి మైక్రోసాఫ్ట్ వారు ఆహ్వానించారు.పరంజ్యోతి విజయవాడలోని సేయింట్ ఆన్స్ గ్రూప్, హైదరాబాద్లోని ఎస్ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, లోనావాలా లోని ఆర్య గురుకుల పాఠశాలకు చెందిన ఐదు రాష్ట్రాలకు చెందిన ప్రిన్సిపాల్స్ కు శిక్షణ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వంలోని సోషల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

కవి,గేయ రచయిత :

పరంజ్యోతి 100కి పైగా దేశభక్తి, దళిత విముక్తి పిల్లలు సాధారణ పాటలు, బ్యాలెట్, పద్యాలు వ్రాసారు. అవి ప్రచురింపబడ్డాయి. ఈ రచనలు, పాటలకు బహుమతులు కూడా గెలుచుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆయన రాసిన జయహెూ తెలంగాణ పాట చాలా ప్రజాదరణ పొందినది.

పాల్గొన్న సెమినార్లు:

పరంజ్యోతి ప్రతినిధిగా, స్పీకర్ గా హైదరాబాద్, అహ్మదాబాద్, కొచ్చి, చెన్నై, ముంబై, తిరువనంతపురం, ఢిల్లీ మొదలైన ప్రదేశాలలో ప్రత్యేకంగా విద్య మరియు సామాజిక పరమైన సమస్యలపై జాతీయ అంతర్జాతీయ, రాష్ట్రస్థాయి సెమినార్ లలో పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థల అధ్యయనం కోసం సందర్శించిన దేశాలు :

(2014), కేమాన్ ఐలాండ్స్ (2014), థాయిలాండ్ (2015), శ్రీలంక (2017) అమెరికా (2008 నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం)

అవార్డులు, గౌరవాలు:

### దళితరత్న అవార్డు:

దళితుల విద్య కోసం చేసిన కృషికి తెలంగాణ ప్రభుత్వం గుర్తించి అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ బాల్క సుమన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో 2015 ఏప్రిల్ 14న దళితరత్న అవార్డు బహుకరించారు.

ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కోసం ఇంటర్నేషనల్ అచీవ్మెంట్ అవార్డు:

భారత రాయబారి డా. విబి సోని సమక్షంలో థాయ్ లాండ్,మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ కొర్నే దబ్బరాన్ని,న్యూ ఢిల్లీలోని గ్లోబల్ అచీవర్స్ ఫౌండేషన్ పాఠశాల విద్యా రంగంలో పరంజ్యోతి అందించిన విశేషమైన కృషికి 8 ఫిబ్రవరి 2015వ బ్యాంకాక్, థాయిలాండ్లో అవార్డు దక్కింది.

### గౌరవ డాక్టరేట్ :

ఇండియన్ థియోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చెన్నై వారు 28 ఫిబ్రవరి 2007న ముంబైలో జరిగిన కాన్వోకేషన్ వేడుకలో పరంజ్యోతి సేవలు సహకారానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.

### ది ఎమెరేటస్ స్కాలర్ అవార్డు:

2007 నవంబర్ 9న ఇండియన్ ఎడ్యుకేషన్ కాంగ్రెస్,



కేరళ వారు కొట్టాయంలో నిర్వహించిన కాన్వొకేషన్ వేడుకలో పరంజ్యోతి విద్యారంగానికి అందించిన విలువైన కృషికి ది ఎమిరేటస్ స్కాలర్ అవార్డు లభించింది.

### రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు:

ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రాజ్యలక్ష్మి కల్చరల్ ట్రస్ట్ తరపున రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు.

జ్యోతిరావు పూలే, డా. బీ ఆర్ అంబేద్కర్ విశిష్ట విద్యా పురస్కారం :

2010 ఏప్రిల్ 11న వరంగల్ లో ఏపీ టీచర్స్ యూనియన్ ద్వారా విద్యా రంగంలో పరంజ్యోతి విలువైన కృషికి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది.

ఆచార్యదేవో భవ అవార్డు :

2014 సెప్టెంబర్ 10న హైదరాబాద్లో బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ ద్వారా విద్యా రంగంలో విలువైన కృషికి ఈ అవార్డు లభించింది.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు:

2000సంవత్సరం ఏపీ ప్రభుత్వం వారు విద్యాశాఖ వారు వరంగల్ లో అవార్డును అందించారు.

బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు :

1999లో ఏపీ విద్యా శాఖ వారు 10వ తరగతిలో స్టేట్ ర్యాంక్స్ సాధించినందుకు గాను ఈ అవార్డును బహుకరించారు.

బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు:

1998 లో లయన్స్ క్లబ్ ఎన్.జీ.వో. ద్వారా అందించారు.

బెస్ట్ స్కూల్ అవార్డు:

1997లో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ వారు ఈ అవార్డును అందించారు.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మాదిగలకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. మాదిగలో ప్రథమంగా జన్ను పరంజ్యోతి పేరు పరిశీలనలో ఉంది. విద్యా వేత్తగా రాష్ట్ర స్థాయిలో సంబంధాలు ఉండడం తెలంగాణ ఉద్యమంలో వరంగల్ నుండి కిలకి పాత్ర పోషించడం, పార్లమెంట్ లో తనదైన శైలిలో సామాన్యుల సమస్యలు నిర్భయంగా వినిపించగలిగే సామర్థ్యం, ప్రజలకు వ్యక్తిగతంగా సేవ చేయడానికి కూడా ఆర్థికంగా స్థిరపడడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అధిష్టానం పరంజ్యోతి పరిశీలిస్తున్నట్లు సమాచారం. మొన్న జరిగిన శాసన సభ సాధారణ ఎన్నికలలో వర్ధన్నపేట నియోజక వర్గం నుండి టికెట్ ఆశించారు. అధిష్టానం మాజీ ఐపిఎస్ కే ఆర్.నాగరాజుకు కేటాయించడంతో పార్టీ గెలుపుకు వర్ధన్నపేట, వరంగల్, తూర్పు, పశ్చిమ, పరకాల, ఘనపూర్ లాంటి నియోజకవర్గాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో విద్యా వ్యాప్తికి తాను చేసిన కృషిని కూడా పార్టీ పరిశీలన చేస్తున్నారు. అధిష్టానం అన్ని కోణాల్లోనూ పరిశీలించి జేఎస్ పరంజ్యోతికి వరంగల్ పార్లమెంటు టిక్కెట్ కట్టబెడితే గెలుపు నల్లేరు మీద నడకలానే ఉంటుందని రాజకీయ పరిశీలకుల అంచనా.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

సమ్మక్క...సారక్క...తల్లులను దర్శించుకోవడం ఎంతో సంతోషం



వార్త 4లో



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024 పేజీలు : 8

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



## డుమ్మా కొట్టిన అధికారులపై ఆగ్రహం మంత్రి పొంగులేటి ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర సచివాలయంలో గురువారం రెవెన్యూ విభాగంలో ఆకస్మిక తనిఖీలు చేశారు .రెవెన్యూ శాఖ విభాగంలో ఉదయం 11.40 వరకు పూర్తి స్థాయిలో ఉద్యోగులు తమ తమ విధులకు హాజరు కాకపోవడంతో ..మిగతా 2లో



## సంత్ సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం నాడు భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాలులో...మిగతా 2లో



## పట్టణ ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలి

వార్త 8లో



## వినతి పత్రం అందజేసిన పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు

వార్త 8లో

# పరీక్షల్లో సమస్యలు తలెత్తొద్దు

### హేమంత్ కేశవ్ పాటిల్



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ఈ నెల 28 నుంచి మార్చి 19వ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ంలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులతో...మిగతా 2లో



## సర్కార్ బడుల్లో కరువైన మరుగుదొడ్లు

వార్త 3లో



## పన్ను వసూళ్లలో పురోగతి అవసరం: సి డి ఎం ఏ దివ్య దేవరాజన్

వార్త 8లో



వార్త 4లో

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.

# సంత్ సే ను స్ఫూర్తిగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ వారి 285 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ముందుగా భోగ్ భండారు పూజకార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతర జరిగిన సభాకార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ.... సేవాలాల్ మహరాజ్ వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని, బంజారా కుటుంబాలలో వెలుగు నింపిన సేవాలాల్ చిరస్మరణీయులని, అహింసామార్గంలో ఆయన గడిపిన జీవిత విధానం అందరికి ఆదర్శమని అన్నారు. గిరిజనులలో కష్టపడేతత్వం ఉంటుందని, శ్రమనే నమ్ముకొంటారని, ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలను గిరిజన సోదరులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. మన జిల్లాకు చెందిన కేతావత్ సోమలాల్ పద్మశ్రీ రావడం మన జిల్లాకే గర్వకారణమని అన్నారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.... సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజన జాతికి అందించిన సేవలను అందరం గుర్తుంచుకోవాలని, ఈ సంవత్సరం భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులలో బంజారా ముద్దుబిడ్డ మన జిల్లాకు చెందిన కేతావత్ సోమలాల్ రావడం జంజారా జాతికే కాక భారతదేశానికే గర్వకారణమని, అయన భగవద్గీతను బంజారా భాషలో వ్రాయడం అపూర్వమని అన్నారు. పట్టుదల ఉంటే జాతీయ స్థాయిలో గుర్తింపు కానీ అవార్డులు కానీ ఖచ్చితంగా వస్తాయని, తండాలు గిరిజన విధానానికి నిదర్శనమని, ప్రస్తుతం యువత తండాలను సందర్శించి గిరిజన జీవన విధానంపై, సంస్కృతిపై అవగాహన పెంచుకోవాలని, బంజారాభాష గర్వించదగినదని, దానిని బ్రతికించాలని తప్పయినా సరే గిరిజన భాషను మాట్లాడాలని, తప్పుల నుండే నేర్చుకుంటామని, మన భాషను ముందు తరానికి అందించాలని అన్నారు. అందరినీ చదివించాలని, 18 సంవత్సరాల లోపు పెళ్లిల్లు చేయరాదని, దురలవాట్లకు దూరంగా వుండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇన్ ఛార్జ్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.ఎ.కృష్ణణ్, ఎంపిపి నరాల నిర్మల, ఎంపిపి నూతి రమేశ్, జిల్లా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బానోతు రాములునాయక్, ఉపాధ్యక్షులు ధరావత్ సతీష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు గోపీ నాయక్, కోశాధికారి రాజేంద్ర నాయక్, కార్యవర్గ సభ్యులు, గిరిజన ప్రతినిధులు, గిరిజనులు, ప్రజలు పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు





(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంత మంది సమయానికి రాకపోవడం బాధ్యతరాహి త్యం అన్నారు. ఉన్నతాధి కారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. .హాజరు పట్టికలు పరిశీలించారు... రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లో ఏ సెక్షన్ లో కూడా పూర్తిస్థాయిలో ఉద్యో గులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజా పాలనలో రెవెన్యూశాఖ కీలకపాత్ర వహిస్తుండగా ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాల్సిన సచివాలయ అధికారులు, సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు.



# పరీక్షల్లో సమస్యలు తలెత్తొద్దు





(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో 50 పరీక్షా కేంద్రాల్లో 32,895 మంది జనరల్, వొకేషనల్ విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 473 పరీక్షా కేంద్రాల్లో 19,715 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలనీ అందుకు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రతతో పాటు, తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమీషనర్లు, గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ,పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అనుకూలంగా ఉండేలా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, అనుమతించరాదని తెలిపారు. ఈ సమావేశానికి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ యూసఫ్ షరీఫ్, తదితరులు హాజరయ్యారు.

## మాధవరం కాంతారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.హర్షణపల్లి సూర్యరావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్చార్జ్, నారాయణపేట జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు జన్మదిన సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు గురువారం కూకట్ పల్లి లోని పార్టీ కార్యాలయంలో వారిని కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయజేశారు, ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజల మన్నారులు పొంది మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఓ.బీ.సీ మోర్చ నాయకులతోపాటు కూకట్ పల్లి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో కరువైన మరుగుదొడ్లు

- ఎవ్వరికీ పట్టని విద్యార్థుల గోస
- ప్రభుత్వాలు మారుతున్నా... మారని పాఠశాలలు..?
- రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అరకొరా వసతులు
- - పట్టించుకోండి సారో.....అంటున్న విద్యార్థులు







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

పాఠశాలలు రేపటి దేశ భవిష్యత్ కి పునాదులు.. విద్యార్థి ప్రాథమిక విలువలు నేర్చుకునేది ఇక్కడే. ప్రభుత్వాలు మారుతు న్నా.. విద్యార్థులను తీర్చిదిద్దే పాఠశాలల పరిస్థితులు మాత్రం మారడం లేదు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఉన్నప్పటికీ అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, తాగునీటి వసతులు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా.. పాఠశాలల దుస్థితి మారడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లా, నకిరేకల్ నియోజికవర్గం రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నమని విద్యార్థులు వాపోతున్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అవస్తలు పడుతున్నారు. శుభ్రత లేని పాఠశాల, పందుల బెండదా, బయటి వ్యక్తులు మూత్ర విసర్జన, బయటి వ్యక్తులు బండ్లు పార్కింగ్ చేయడం, డ్రైనేజ్ వ్యవస్థ...ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామ మాత్రంగా నిర్మించిన మరుగు దొడ్ల వలన బయట కూర్చుందామంటే దుర్వాసన వలన కూర్చోలేక పోతున్నామంటున్నారు. పేరుకే ఉన్నత పాఠశాల కానీ... సౌకర్యాలు మాత్రం ఘోరం. ఇప్పటికైనా కలెక్టర్, జిల్లా విద్యాధికారి స్పందిచి సౌకర్యాలు కల్పించగలరని విద్యార్థులు కోరుతున్నారు.

# మహిళా కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన.రవిసింగ్..



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి బాలనగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో “అశోక్ ఫ్యాబ్రికేషన్ ప్రైవేట్ లిమిటెడ్” కంపెనీలో స్వప్న అనే కార్మికురాలు గత 16 సంవత్సరాల నుంచి పనిచేసేవారు,కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీకి కొన్ని రోజులు వెళ్లలేదు,అ తర్వాత కంపెనీకి వెళ్తే కంపెనీ యాజమాన్యం కంపెనీకి వద్దు అని యజమాన్యం పనిలో నుంచి తీసేయడం జరిగింది... స్వప్న అనే కార్మికురాలు యజమాన్యంతో నేను కంపెనీకి వస్తాను తీసుకోండి అని ఎన్నిసార్ల చెప్పిన యజమాన్యం మాత్రం నిర్లక్ష్యం వహించి తీసుకోలేదు...ఆ తర్వాత కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక గత 16 సంవత్సరాల నుంచి డ్యూటీ చేస్తున్న కాబట్టి నాకు రావలసిన గ్రాడ్యుయేట్ ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినా కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకుండా బయటకు పంపేవారు.. గత కొన్ని రోజుల తర్వాత ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తెలుసుకుని వాళ్ళకు తెలిసిన సన్నిహితుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యుయేట్ మొత్తం 50/-వేల రూపాయలను ఇప్పించారు... కార్మికురాలు స్వప్న మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి.మనోజ్ కుమార్.అనిల్ కుమార్.సుదర్శన్.జగన్ తదితరులు పాల్గొన్నారు..

# మాధవరం కాంతారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



కూకట్ పల్లి నియోజకవర్గ మరియు నారాయణపేట జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు జన్మదినాన్ని పురస్కరించుకుని వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. మాధవరం కాంతారావు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# షిరిడి సాయినాధుని దర్శించుకున్న మాధవరం కృష్ణారావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,లక్ష్మీబాయి దంపతుల 35 వివాహ వార్షికోత్సవం సందర్భంగా షిరిడి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,తూముకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయినేని తులసిరావు దంపతులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు..

# రైతులను బలి తీసుకుంటున్న మోడీ సర్కారుకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



గత కొన్ని రోజులుగా పంజాబ్ , హర్యానాకు చేందిన రైతులు కనీస మద్దతు ధర కల్పించాలని సంయుక్త కిసాన్ అధ్వర్యంలో చేస్తున్నా ఆందోళనను చట్టబద్దంగా శాంతి యుతంగా చేస్తున్నా పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వదిలి రైతులకు న్యాయం చేయాలని జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ అన్నారు. రైతు నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పి వారికీ న్యాయం చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం అందోలనను విరమించాంచలని, రైతులను డిమాండ్ చేస్తూ దేశానికీ అన్నం పెట్టే రైతన్నల మీద బాష్పవాయువు ప్రవేశ పెట్టి, కాల్పులు జరిపి, యువ రైతుల ను బలి చేయడమే కాకుండా ఇంకా ఆలస్యం చేస్తూ రైతుల మీద యుద్ధం చేస్తూ రైతులను ఇంకా ఇబ్బంది పెట్టడం సరికాదని వారు అన్నారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశంలో చేస్తున్నా నియంతృత్వ పోకడలతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైతన్నలు రోడ్ల మీద ధర్నా రాస్తారోకో చేసే పరిస్థితిని మోడీ తీసుకువచ్చారని వారు వాఖ్యానించారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకు న్యాయం చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి రైతులు నిరుద్యోగులు చెప్తారని తెలిపారు.

# బోగారం గ్రామానికి హైమాస్ట్ లైట్లు బహుకరణ







- రూ.80000/- వెచించి ప్రజలకి వెలుగులు
- స్విచ్ వేసి లైట్ల ప్రారంభం
- చేసిన కూనూరు సాయి కుమార్ గౌడ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని బోగారం గ్రామం వివేకానంద విగ్రహం సెంటర్లో గత కొన్ని సంవత్సరాలుగా వెలుగులు లేకుండా హైమాస్ట్ లైట్లు వృధాగా పడిఉండటంతో ప్రజల ఇబ్బందులు చూడలేక నేనున్న అని ముందుకు దాత కూనూరు సాయి కుమార్ గౌడ్ వచ్చి రూ.80000/- రూపాయలు వెచించి నాలుగు హైమాస్ట్ లైట్లను బహుకరించారు. ఈ లైట్లను తానే స్వయంగా కొనుగోలు చేసి బిగింపజెసి బుదవారం సాయంత్రం స్విచ్ ఆన్ చేసి లైట్లు వెలిగించి ప్రారంభించారు. ప్రజల ఇబ్బందులు చూసి గ్రామానికి సహాయ సహకారాలు అందజేసిన సాయి కుమార్ గౌడ్ కి గ్రామస్తులు, యువకులు, ప్రశంసంచి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కూనూరు నరేష్ గౌడ్, గోగు మధు యాదవ్, జెల్ల శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, బైకాని మల్లేష్, ఎస్కే.మోహిన్, కడారి లక్ష్మణ్, శానగొండ గోపాల చారి, మేడి లింగస్వామి, నేరేటి మల్లేష్, రాపోలు, రాపోలు సాంబయ్య, మేడి గంగయ్య, గోగు సత్తయ్య, దూదిమెట్ల బుచ్చయ్య, గోగు ముత్యాలు, మేడి కృష్ణ, చెరుకు శంకరయ్య, బద్దుల శంకరయ్య, కట్టా దశరథ రెడ్డి, గుర్రం ముత్తయ్య, పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## హేమంత్ కేశవ్ పాటిల్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం ఆయన కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్యా భవన్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలేన్స్ , వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహి ంచిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వివిధ బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన యాప్ లు, ఆన్లైన్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలులో భాగంగా మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్థవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, దామోదర్, ఎంసిసీ నోడల్ ఆఫీసర్, % గ్లా ణఎ.జజుూ% శ్రీనివాసరావు, శిక్షణ నోడల్ ఆఫీసర్ హుస్సేన్ బాబు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, వివిధ టీముల అధికారులు, వ్యయ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్ర ౕమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులు, ఏర్పాట్లు, తదితర విషయాలపై జిల్లా స్థాయి ట్రైనర్స్ తరాల పరమేశ్, సోమయ్య లు అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.



# పిచర సమ్మక్క...సారక్క...తల్లులను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది....

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.....**







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మహిమాన్విత తల్లులు సమ్మక్క... సారలమ్మలను.... దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం హనంకొండ జిల్లా వేలేరు మండలం పిచర శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా తల్లులకు ఎత్తు బంగారం సమర్పించుకుని సమ్మక్క సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులను దర్శిం చుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి గత పది సంవత్సరాలుగా ప్రతి జాతరలో సీఎం కేసీఆర్ తో పాటు కలిసి అమ్మవార్లను దర్శించుకునే వారిని. ఆ తల్లుల దీవెలను రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకున్నా నని అన్నారు. జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారని కానీ జాతరలో సానిటేషన్, తాగునీటి సమస్య ఉందని ప్రజలు మా దృష్టికి తీసుకువస్తున్నారని ప్రభుత్వం స్పందించి జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు , ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలను గురువారం నాడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు నానమ్మ సోమక్క మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. మైలారం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన గూడెల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కలిగించారు. అనంతరం బురాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుశ కరుణాకర్ రెడ్డి తండ్రి కుశ బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ బిఆర్ఎస్ పార్టీ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి రాయపర్తి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ రాయపర్తి ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి మండల పార్టీ



ప్రధాన కార్యదర్శి పూస మధు రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నరసయ్య ఎంపీటీసీ ఐత రామచందర్ పార్టీ నాయకులు ఎండి నహీమ్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ లో అభయాంజనేయ స్వామీ విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు పులిపాటి శ్రీనివాస్,ప్రభాకర్,ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్,ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ విజయం కోసం విజయ సంకల్ప బస్సుయాత్ర ను జయప్రదం చేయండి.. రాష్ట్ర నాయకులు.. ఎం.రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

రాబోయే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ తలపెట్టిన విజయ సంకల్ప బస్సు యాత్ర శేరిలింగంపల్లి నియోజకవర్గంలోకి శుక్ర వారం సాయంత్రం 2 గంటలకు నానక్ రామ్ గూడ సర్కిల్ (ఓ.ఆర్.ఆర్ ఫ్లైఓవర్) వద్ద ప్రారంభమై బి.హెచ్.యి.ఎల్ వద్ద ముగుస్తుంది , ఈ బస్ యాత్ర కు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి వర్యులు అశ్విన్ చౌబే , చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు



కొండా విశ్వేశ్వర్ రెడ్డి లు విచ్చేయుచున్నారు, కావున డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, యాత్ర కమిటీ ఇన్చార్జులు, రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని మోర్చల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు అందరూ పాల్గొని ఈ బస్సుయాత్ర ను విజయవంతం చేసి ఆనంతరం ఆల్విన్ కాలనీ చౌరస్తా మియాపూర్ లో నియోజక వర్గ బహిరంగ సభ లో పాల్గోని విజయవంతం చేయవలసిందిగా బిజెపి రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# జాతర లో ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు....

## ?అమ్మవారి పేట లో ప్లాస్టిక్ నిషేదం పై చైతన్యం....

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా పరిధి 44 వ డివిజన్ అమ్మవారి పేట లో కొనసాగుతున్న సమ్మక్క- సారలమ్మ జాతర జరుగుతున్న నేపద్యం లో ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణ హితం కోరుతూ బల్దియా అధికారులు భక్తులకు అవగాహన కల్పిస్తున్నట్లు జాతర శానిటేషన్ ప్రత్యేక అధికారి/బయలజిస్ట్ జీ.మాధవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జాతర కొనసాగుతున్న ప్రస్తుత తరుణం లో నిత్యం శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించడం తో పాటు ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ హితం నకు దోహద పడవచ్చునని, ప్లాస్టిక్ ను విడనాడడం ద్వారా క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చునని భక్తులకు అవగాహన కలిగిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తల్లుల కొలువైన





ప్రాంతం లో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో శానిటరీ సూపర్వైజర్ భాస్కర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ యాదయ్య సిబ్బంది మల్లయ్య,కుమార స్వామి,షకీల్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ రైతులను కాల్చి చంపుతున్నారు.ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

రైతు వ్యతిరేక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. గురువారంగాంధీ భవన్‌లో రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వెళ్తే వారిపై ఉక్కుపాదం మోపిన మోడీ ప్రభుత్వ తీరుపై జరిగిన పత్రికా,విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్, టీపీసీసీ అధికార ప్రతినిది డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా




సుజాత పాల్ మాట్లాడుతూ రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వస్తే, మోడీ రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని, రైతులు పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని మోడీని కలవడానికి వస్తే ఒక యువ 20 ఏళ్ల రైతును మోడీ ప్రభుత్వం కాల్చి చంపిందని, న్యాయం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తుంటే, మోడీ రైతులను కాల్చు చంపుతున్నారని అన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాడుదాం

**ఐఎఫ్టియు సూర్యాపేట జిల్లా ప్రథమ మహాసభ విజయవంతం.**

**– కె.సూర్యం ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం పిలుపునిచ్చారు. ఈ రోజు ఐఎఫ్టియు సూర్యాపేట జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా కొత్త బస్టాండ్ నుండి పబ్లిక్ క్లబ్ వరకు కార్మికులతో ప్రదర్శన చేసి, పబ్లిక్ క్లబ్ లో సభ నిర్వహించడం జరిగింది. కార్మికొద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఐఎఫ్టియు జెండాను జిల్లా అధ్యక్షులు వెర్పుల లక్ష్మయ్య ఎగరవేశారు. ఆనంతరం జరిగిన సభలో అమరవీరులకు రెండు నిమిషాలు నివాళులర్పించారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వేర్పుల లక్ష్మయ్య అద్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, ముఖ్య వక్తగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడాలని కార్మికులకు చట్టబద్ధత తీసుకొచ్చి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. కార్మికులు శ్రమ దోపిడీ గురవుతున్నారనీ, దోపిడీ నుంచి విముక్తి కలిగించాలని కోరారు. రైస్ మిల్లులలో, ఫ్యాక్టరీలలో, భవన నిర్మాణ రంగంలో, హమాలి కార్మికులుగా, కేజీబీవీ లలో, మోడల్ స్కూల్ హాస్టల్ లో, ఆటో కార్మిక రంగంలో, వివిధ రంగాలలో అనేక రకాల కార్మికుల పక్షాన ఐఎఫ్టియు పోరాటాలు చేస్తుంది అన్నారు. రాష్ట్రంలోనే అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించింది అనీ గుర్తు చేశారు.అనేక సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు లేవు,చట్టబద్ధ హక్కులు లేవు అన్నారు. కార్మిక ప్రయోజనకరమైన ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి పని జీవన భద్రతకు కలిగించే హక్కులు నేటికీ అమలు కావడం లేదు అన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మిక వర్గానికి సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందడం లేదు అన్నారు.అనేక కేసులు పెండింగ్లో ఉన్నాయి. ఆటో కార్మికుల బతుకులు మరింత దుర్భరంగా ఉన్నాయి. ట్రాఫిక్ పోలీసుల వేధింపులు అదనపు చలానాలు ఫైన్లు వేస్తూ ఆటో కార్మికులని వేధిస్తున్న పరిస్థితి ఉంది అన్నారు. ఆటో స్టాండ్ లకి అనుమతి లేకుండా, అడిగితే అవకాశం ఇవ్వకుండా ట్రాఫిక్ పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారు అన్నారు. మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సౌకర్యం హర్షించ తగినదే కాని దాని వల్ల ఇబ్బందులకు గురవుతున్నా ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పారబాయిల్డ్ రైస్ మిల్లులలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలని వారు కోరారు. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కు మోడల్ స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బందికి సుమారు మూడు నుండి ఐదు నెలల కాలపు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి అన్నారు. దాదాపు రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క ఉద్యోగికి సకాలంలో జీతాలు రాకపోవడంతో పాటు సుదీర్ఘకాలంగా అనేక సమస్యలు పెండింగ్లో కొనసాగుతున్నవి సిబ్బంది కొరత వంట పాత్రల కొరత, ఈ సంస్థలో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వేతనాల చెల్లింపులు తీవ్ర జాప్యం మూలంగా కేజీబీవీ మోడల్ స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మానసిక ఒత్తిడిని ఆర్థిక ఇబ్బందిని తీవ్రంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సభలో రిటైర్డ్ ఎమ్మార్వో, న్యాయవాది లింగంపల్లి భద్రయ్య, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కసర్ల దుర్గయ్య, ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ వీరబాబు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య, పల్లయ్య,అరుణోదయ జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, వీరబోయిన రమేష్,ఎస్కే సయ్యద్ చిత్తలూరు లింగయ్య, వాజిద్ రేణుక, జయమ్మ, మంగమ్మ, కర్ణకర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనప్రియనగర్ -1 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గంకు అభినందనల వెల్లువ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్-1 కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ కార్యవర్గం ను మాజీ అధ్యక్షులు శాంతయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ అధ్యక్షులు జయసూరి, ఉపాధ్య క్షులు మల్లికార్జున్,మల్లేష్,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీ సురేష్,మర్ధమ్మ,ట్రెసరర్ శ్రీనివాస్,కల్చరల్ సెక్రటరీ ప్రభ,సభ్యులు సత్యనారాయణ, జగన్ మోహన్ రెడ్డి,వా సుదేవ్, బ్రమయ్య,సాంబశివరావు,గణేష్,రమేష్ , గురువారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భం గా నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించి, సన్మానించి, అభినదించారు. ఈ కార్యక్రమంలో జనప్రియ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నాయకులు కృష్ణ ముదిరాజ్,వీరేందర్ గౌడ్,కూన సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## అధికారులు న్యాయం చేయాలని రైతు ఆవేదన.

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర లో గల సర్వే నంబర్ 446/అ 3లో మొత్తం నాలుగు ఎకరాల 30 గుంటల భూమి ఉందని అందులో తమ తండ్రి కనగాల. వెంకటేశ్వర్లు ఎస్సీ కాలనీకి మూడు ఎకరాల ఆరు గుంటల భూమి మాత్రమే విక్ర యించారాని వారసుడు కనగాల. కొండల్ రావు తెలిపారు. మిగిలిన ఒక ఎకరం 24 గుంటల భూమి కి 1980 నుండి పహానిలో, కొత్తగా వచ్చిన ధరణిలో తమ పేరు మీదనే పట్టా ఉందని తెలిపారు. భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తన వద్ద ఉన్నాయని అధికారులు స్పందించి పూర్తి సర్వే చేసి న్యాయం చేయాలని రైతు కొండల్ రావు కోరుతున్నారు. కాగా తమ్మర గ్రామానికి చెందిన తమ బంధువు ఒకరు మాకు తెలియకుండా 12 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ భూమి కోసం తమపై కావాలనే ఇతరులనుమా భూమిపైకి పంపి స్తూ సర్వే కోసం వస్తున్న అధికారులును అడ్డుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# రేపు కోదాడలో నూతన కోర్టు భవనానికి శంకుస్థాపన

## శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**కోదాడ అక్షిత ప్రతినిధి**







కోదాడ లో కోర్టు నూతన భవనం శంకుస్థాపనకు,సబ్ కోర్ట్, అదరపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రారంభోత్సవానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే తో పాటు నలుగురు హైకోర్టు న్యాయమూర్తులు కోదాడకు వస్తున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవ బత్తిని నాగార్జున తెలిపారు. కాగా వారి రాక సందర్భంగా గురువారం కోదాడ బార్ అసోసియేషన్ నాయకులతో కలిసి అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య శంకుస్థాపనకు, కోర్టుల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని, నాగార్జున,ఉపాధ్యక్షులు గాలి.శ్రీనివాస్ నాయుడు, సెక్రటరీ. శరత్ బాబు,జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# హైదర్ నగర్ కిందికుంట చెరువు సుందరీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలన... కార్పొరేటర్.. నార్నె శ్రీనివాస రావు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ కిందికుంట చెరువు సుందరీకరణ పనులను ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఒకప్పుడు రాళ్ళు, రప్పలతో మురికి కూపం లాగా ఉన్న కిందికుంట చెరువు కు మహర్దశ వచ్చినది అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నాం అని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు ప్రణాళిక తో, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ విశ్వం, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్ నాయక్, కాంట్రాక్టర్ నాగి రెడ్డి పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలి

## ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు.



**కోదాడ అక్షిత ప్రతినిధి**

పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. గురువారం పట్టణం లోని హుజూర్నగర్ రోడ్డులో సిరి డెంటల్ స్ట్రీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన వాణిశ్రీ హాస్పిటల్ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. పేదలకు తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వాణిశ్రీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన డాక్టర్ ఎస్ మహేష్ ని అభినందించారు. అనంతరం డాక్టర్ సుబ్బారావుని ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ రాజేష్, డాక్టర్ యశ్వంత్, కుటుంబ సభ్యులు నాగమల్లేశ్వరరావు, వాణిశ్రీ, లహరి, మధు, మణి తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేసిన పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం22**

పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు గురువారం వినతి పత్రం అందజేశారు పోచారం పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కొరకై సి.సి. రోడ్లు, తాగునీరు పైపులైన్లు, అన్నోజిగూడ లోని ఎన్ టి పి సి నందు ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్లు మరమ్మత్తులు, రాజవ్ గృహకల్ప కాలనీలోని బ్లాకులపై ఉన్న వాటర్ ట్యాంకుల లీకేజీలు మరమ్మత్తుల గురించి మున్సిపల్ అభివృద్ధికై సానుకూలంగా స్పందించి పలు అభివృద్ధి పనులపై దృష్టి సారించిలని ఆయన వినతి పత్రంలో కోరారు...

# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం: సి డి ఎం ఏ దివ్య దేవరాజన్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని కమీషనర్ అండ్ డైరెక్టర్ ఫర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడి ఎం ఏ) దివ్య దేవరాజన్ అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ నుండి వి సి లో బల్దియా కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఎం ఏ మాట్లాడుతూ పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించకూడ దని, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలు విడుదల కంటే ముందే పన్ను వసూలు పెద్ద మొత్తం లో జరగాలని అందుకు తగిన విధంగా కార్యచరణ సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణా రెడ్డి, ఈ ఈ లు శ్రీనివాస్,బి ఎల్ శ్రీనివాస రావు,సాంకేతిక నిపుణులు హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

సిరిపురంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం స్వామి అధ్యక్షులు ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి గ్రామ పెద్దలు కలసి పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. చండీయాగం రుద్ర హెూమం,గణపతిపూజ నవగ్రహ పూజ,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, మల్లికార్జున స్వామి దీవెనలు,కారుణకటాక్షాలు అందరి పై ఉండాలని సిరిపురం గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు.. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ ఎంపీటీసీ బడుగు రమేష్ మాజీ సర్పంచ్ రాపోలు నిర్మల నరసింహ అప్పం రామేశ్వరం,గంగుల రాజిరెడ్డి, పూస



బాలకిషన్,జినుకల ప్రభాకర్, పిల్లల మర్రి శ్రీనివాస్ జెల్లా వెంకటేశం శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ రాపోలు రమేష్ కాంగ్రెస్ నాయకులు సుక్క శ్రవణ్ కుమార్ సూదుల





చంద్రారెడ్డి కూనూర్ రమేష్ పున్న రామ లక్ష్మయ్య కూనూరు రాజయ్య అప్పంగోయల్ పున్న అమరేందర్ ఎండి జమీరుద్దీన్ దాసి రెడ్డి వెంకట రమణారెడ్డి సిల్వర్ యాదగిరి గుంటోజు వెంకటేశం పూజారి బ్రహ్మశ్రీ నాగార్జున చార్యులు ఆలయ అర్చకులు జిల్లా అంజయ్య పాల్గొన్నారు.

